# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళిక


సంపుటి:01 | సంచిక:07 | మంగళవారం | నవంబర్ 12, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




# ఏది ప్రజాస్వామ్యం.. ఎక్కడుంది ప్రజాస్వామ్యం..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఏది ప్రజాస్వామ్యం ఎక్కుడుంది ప్రజాస్వామ్యం... ఎవరన్నారు ప్రజాస్వామ్యం లో ఉన్నామని...ఈ రాజకీయ పార్టీల తీరు చూస్తే ప్రజాస్వామ్యం పక్కున నవ్వుతోంది.ఈ దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత పార్లమెంటరి విధానాలు, న్యాయ వ్యవస్థ, రాజకీయ,అధికార వ్యవస్థలతో విసిగి వేసారిపోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తుతెచ్చుకుంటారని స్వాతంత్రము రకమునుపే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పిన విధంగా ఈనాటి ప్రజలు ఆ వైపు ఆలోచన చేయాల్సి వచ్చే దిశగా నేటి రాజకీయ పార్టీల నాయకులు అడుగులు వేయడం జరుగుతుందనేది మేధావుల భావన.ఇందుకు ఏ రాజకీయ పార్టీని కించపరిచేలా కానీ మరొక పార్టీని భుజాలు కెత్తుకుని మోయడం కాదు.నేటి సమాజంలో జరుగుతున్న రాజకీయ పార్టీల విధానాన్ని చూసి ప్రజలు చెందుతున్న ఆవేదన చూసి అందిస్తున్న కథనం...ఏమిటీ ఆ విధానాలు ఎందుకు ఈ దిగజారిన విధానం అని ఒక సారి ఆలోచన చేస్తే అందరికి అర్థమవుతుంది.ముఖ్యంగా నవ్యాంధ్ర ప్రదేశ్ రాజకీయాల నాటకీయ పరిణామాలు చూస్తుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ .ముక్కున వేలేసుకుం టుంది. ..రాజకీయాలు అనేది మానవ సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యమైన అంశం,

మిగతా 2లో

ఇదేనా ప్రజల పట్ల చిత్తశుద్ధి..
అధికారం ఉంటేనా సభలు..
అధికారం పోతే సభలు అక్కర్లేదా..
ప్రజలే అంతిమంగా ఆవివేకులా..
ఇదేనా సంప్రదాయం
ఇందుకేనా ప్రజలున్నది..
వీరేనా మన ప్రజాప్రతినిధులు ..
వీరితోనేనా ప్రజల
జీవితాలు బాగుపడేది..
వీరు ప్రజా రక్షకులా...
లేక ప్రజా శిక్షకులా..
ఎక్కడుంది ఈ రాజ్యాంగ
విధానం..
చట్ట సభలురాని సభ్యులెందుకు..
చట్ట సభలను
దారి మళ్లించిందెవరు..
మళ్ళీ చట్టాలు చేసేదెవరు..
చట్టమా...నీవెవరికి చుట్టమో..
ఇదేమి రాజకీయ రాక్షస క్రీడ..

# పాయకాపురంలో పుస్తకావిష్కరణ జరిగిందా..?



(కృష్ణసింధు,ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)

పుస్తకం ఒక మస్తకం...ఆ పుస్తక పరిచయం ఒక అనుభూతి. ఒక పుస్తకావిష్కరణ జరిగితే ఎన్నో మస్తిష్కాలలో మేధస్సు పెరుగుతుంది. అసలు పుస్తకావిష్కరణే ఒక నాటకం అయితే ఆ పుస్తకకావిష్కరణ పేరుతో ఎవరి కొంపల్లో చిచ్చు పెట్టి తన కొంపను కాపాడుకోవాలని కుయుక్తులు చేస్తే అటువాటివాడిని ఏం చేసినా పాపం కాదని మెజార్టీ ప్రజల అభిప్రాయం. ఒకడు కొంత కాలంగా తానొక అపర బ్రహ్మనని తాను తలుచుకుంటే నాటి విశ్వామిత్రుడు త్రిశంకు స్వర్గం సృష్టించి నట్లు ఇతగాడు కూడా ఇంకో పెంకుల స్వర్గం సృష్టిస్తానని చెప్పుకుంటూ చెల్లుబాటు అవుతూ వస్తున్నాడు. ఇతగాడి దగ్గర అపార సంపద గుట్టలు గుట్టలు బంగారం ఉందని చెప్పడమే ఉందొ లేదో అంతా ఆ పరమేశ్వరుడికెరుక.

అలా ఆర్భాటాలు చేస్తూ ఐదు వేలు పది వేలు ఇస్తూ తానొక శ్రీపతి పండితారాద్యులనని ,మరో ఘంటసాల అని ఇంకా ఏదో బ్రమల్లో ఉంటూ బీరాలు పోతు పలానా వారితోనే పది పాటలు అంటూ పెద్ద పెద్ద ఫోటోలు వేయాలని లోన చెబుతూ అబ్బే తనకు తీరికే లేకుంటే తన రాక కోసం ఎంతో తపన పడుతున్నారని తప్పుడు మాటలు చెబుతూ తూతూ అంటూ తాళం పల్లవి అనుపల్లవి లేక పోయినా తన స్థాయికి తగని పాటలు పాడుతూ పాటక లోకాన్ని మెప్పిస్తున్నానే భ్రమలో ఉంటూ అందరిని భ్రమిస్తూ ఉన్నాడు ఇతగాడు. అయితే ఇటీవల కళారంగలో ఇటువంటి వారి వల్ల అనుకోని దుస్సంఘటనలు జరిగాయి.అవి ఏ గ్రహపాటో జరిగితే అందుకు కొంతమంది పెద్దలు కొంత సమయం కేటాయించి కళారంగంకు కీడు జరగకుండా చూడాలని నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో

పుస్తకావిష్కరణ పేరుతో ఎవరు పుస్తులు
తెంచాలన్నారు..
వాడి ముష్టి కోసం ఎగబాకిందెవరు..
ఆ పన్నెండు మంది అతగాడిని
ఎందుకు టార్గెట్ చేశారు..
గ్రంధాలయంలో కూసిన కూతలు నిజం కాదా..?
ఆ కూతలు నిజమైతే ఎలా..కాకుంటే ఏమిటీ.. ?
అన్నీ అబద్ధాలే అయితే అబద్ధాల వెనుక ఉన్న
ఆంతర్యం మేమిటీ...?

ఆహ్లాదకరమైన వాతావరణం లో
అలజడులు దేనికోసం..?
అంత మొనగాడైతే అక్కడనుంచి
ఉడాయించడం దేనికీ ..
అతగాడిలో ఉన్న ఆంతర్యమేమిటి..
ఈ తప్పులకు జీడిమెట్ల రౌడీ అండగా ఉంటాడా..
కళారంగం లో ఈ అల్లకల్లోలం దేనికి..
ఎవరి స్వార్థం కోసం ఇదంతా జరుగుతుంది..
పాయకాపురం పూర్తికథ ఏమిటీ..?

# తమ్ముడు చేసిన పాపాలకు అన్నకు సంబంధం లేదా..?

తమ్ముడి ఘనకార్యాలకు
తడబాటుదేందుకు..
తమ్ముడు కొట్టుకొచ్చిన
రూపాయి చెల్లించేదెవరు..
తమ్ముడికే మరణం..తమ్ముడి
ఖాతా కు ఉండదా..
ఆర్బీఐ కొత్త రూల్ ఇచ్చిందా..
ఓహో వీరేమీ రాజ్యాధినేతలు
కాదుగా..
రాజ్యాధినేతలకు లేని
అధికారం ఎలా వచ్చింది..
అదంతా ఆ చెల్లి ముసుగులో
ఉన్న చెలికి తెలిసే
జరిగిందా..
తమ్ముడు పోయి
తొంబై రోజులు
దాటిన తరువాత ..?
తమ్ముడు లీలల వెనుక ఉన్న
తల్లుల కథేమిటీ..
అమ్మా అంటూ అప్పనంగా
దోచుకున్నదెందుకు
జీడీమెట్ల రౌడీలు ఉంటే
జీవితాలు తారుమారు
చేస్తారా..
అసలు
జీడిమెట్లలో రౌడీలున్నారా..
ఆ రౌడీలుండగా ఆరోజు
బౌన్సర్లు ఎందుకోసం..
బెజవాడలో వీరి ఆగడాల
కోసం ఆమె అండ
సరిపోతుందా

(కృష్ణసింధు,
ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)



వచ్చే సంచికలో మీ ప్రజాభూమిలో...

# రూ.2,94,427.25 కోట్లతో బడ్జెట్



-అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పయ్యావుల కేశవ్

-వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అచ్చెన్నాయుడు



అటు, 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం రూ.2,94,427.25 కోట్లతో బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916.99 కోట్లు కాగా.. మూలధన వ్యయం అంచనా రూ.32,712.84 కోట్లు. రెవెన్యూ లోటు రూ.34,743.38 కోట్లుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు రూ.68,742.65 కోట్లు ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.)లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచ్చని అంచనా కట్టారు. యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ- రూ. 322 కోట్లు, పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు, పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ. 687 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాల శాఖ- రూ. 9,554 కోట్లు, ఇంధన శాఖ - రూ. 8,207 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖ- రూ. 3,127 కోట్లు కేటాయించారు. ఇంకా వివిధ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ కేటాయింపులు చేశారు.

2

# సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ:భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా ఇతర ప్రముఖులు హాజరయ్యారు. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో నూతన సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు చేపట్టారు. వచ్చే ఏడాది మే 13 వరకూ ఈయన పదవిలో కొనసాగనున్నారు.

మిగతా 2లో

# అత్తమీద కోపం దుత్తమీద చూపించినట్లుగా ఉంది

## అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసింది? :వైఎస్ షర్మిల



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోమారు విమర్శనాస్త్రాలు సంధించారు. సోమవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు జగన్‌తో పాటు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు గైర్హాజరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ఆమె సోమవారం ఓ ట్వీట్ చేశారు. అత్తమీద కోపం దుత్తమీద చూపించినట్టుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు ఉందన్నారు. అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసింది? అని అన్నారు. ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది? మీ స్వయం కృతాపరాధం మిమ్మల్ని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే... ఆ హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతా అనడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనమన్నారు.

మిగతా 2లో

# గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ: మంత్రి నారా లోకేశ్



2

ప్రజాభూమి

## గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ

**: మంత్రి నారా లోకేశ్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విద్యారంగంలో ఐదేళ్లలో నెంబర్ వన్ చేస్తామని స్పష్టీకరణ గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు రూ.6,500 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గారని నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కేజీ టు పీజీ విద్యా విధానంతో ఏపీ విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని అన్నారు. ఐదేళ్లలో ఏపీ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని వివరించారు.

# సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి

కీలక తీర్పుల్లో భాగస్వామి.న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించిన సంజీవ్ ఖన్నా ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితులై.. 2006లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎన్నికల బాండ్లు రద్దు చేయడం, ఆర్టికల్ 370 రద్దు సమర్థించడం వంటి కేసుల్లో కీలక తీర్పులు ఇచ్చారు. ఈ ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా ఉన్నారు. మద్యం కుంభకోణంలో ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేశారు.భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్ల పాటు సేవలందించిన జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన ఎన్నో పరివర్తనాత్మక తీర్పులు, గణనీయమైన సంస్కరణలతో భారత న్యాయవ్యవస్థలో తనదైన ముద్ర వేశారు. అయోధ్య భూవివాదం పరిష్కారం, ఆర్టికల్ 370 రద్దు, సమ్మతితో కూడిన స్వలింగ సంపర్కం నేరం కాదని చెప్పడం వంటి పలు కీలక తీర్పులు ఇచ్చారు. సుప్రీం న్యాయమూర్తిగా ఎనిమిదేళ్లలో 38 రాజ్యాంగ ధర్మాసనాల్లో భాగస్వామిగా నిలవడం ఆయన మరో ఘనత. సర్వోన్నత న్యాయస్థానంలో ఆయన 500కు పైగా తీర్పులు ఇచ్చారు. ఒక్క తీర్పులతోనే కాక, న్యాయ విభాగంలో పలు సంస్కరణలు సైతం ప్రవేశపెట్టారు. ఈ - కోర్టుల ప్రాజెక్టులో భాగంగా కోర్టు రికార్డుల డిజిటలీకరణను ప్రోత్సహించారు. న్యాయస్థానంలో కళ్లకు గంతలతో ఉన్న 'న్యాయదేవత' విగ్రహాన్ని సమూలంగా మార్చి చేతిలో కత్తిని తొలిగించి రాజ్యాంగం పెట్టారు.

# ఏది ప్రజా స్వామ్యం..

మొదటిపేజీ తరువాయి

ఇది అధికార పంపిణీ, విధానాల రూపకల్పన, అమలు, సంఘం, ప్రాంతం లేదా దేశం యొక్క పాలన చుట్టూ తిరుగుతుంది. సమాజాలు పనిచేసే విధానాన్ని, వ్యక్తులు వారి ప్రభుత్వాలతో ఎలా పరస్పరం వ్యవహరించాలో రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రాజకీయాలు ఎన్నికలు, దౌత్యం, చట్టాన్ని రూపొందించడం, ప్రజా వ్యవహారాల నిర్వహణ వంటి అనేక రకాల కార్యకలాపాలను కలిగి ఉంటాయి.ఎన్నికల నేవి ప్రజాస్వామ్య రాజకీయాలలో ఒక ప్రాథమిక భాగం. పౌరులు తమ ప్రతినిధులను, నాయకులను ఎన్నుకునే వీలు కల్పిస్తుంది. ఎన్నికల ఫలితాలు దేశము లేదా ఆయా రాష్ట్రాలు తీసుకునే నిర్ణయాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.అధికారమనేది ప్రధాన అంశంలో అధికార పంపిణీ,వాటి అమలుకు సంబంధించినవి. అధికారంలో ఉన్నవారు, ఎన్నికైన అధికారులు లేదా ఇతర నాయకులు, ఆర్థిక వ్యవస్థ, చట్టాలు, ప్రజా విధానంతో సహా సమాజంలోని వివిధ అంశాలను ప్రభావితం చేయగల, నియంత్రించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు.రాజకీయాలు ప్రభుత్వ ఆలోచనతో సన్నిహితంగా ముడిపడి ఉన్నాయి, ఇది ఒక సమాజం అధికారాన్ని వినియోగించే, నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ లేదా సంస్థ. ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాలు, రాచరికాలు, అధికార పాలనలు, మరిన్నింటి తో సహా వివిధ రూపాలను తీసుకోవచ్చు. అయితే ఇక్కడ చూస్తే రాజకీయాలు విభిన్నంగా ఉంటున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నికలు జరగడం అధికార మార్పిడి ప్రతి ఐదు సంవత్సరాలు ఒక సారి జరుగుతూ వస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మార్చి 29 1982 నాడు అన్న ఎన్టీఆర్ టీడీపీ పార్టీ స్థాపించి రాజకీయాలలో కొట్టవరవడి ని సృష్టించారు.నాటి ఇందిరమ్మ పాలనను ప్రజల్లో ఎండగట్టి రాజకీయాలకు కొత్త అర్థాన్ని తెచ్చారు. ఆనాటి నుండి ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో అధికారం మారుతూ వచ్చిన నవ్యాంధ్రప్రదేశ్ లో నేడు జరుగుతున్న రాక్షస క్రీడ లేదన్నది నిజమని చెప్పాలి. ప్రజల కోసం ప్రజాసంక్షేమము కోసం అనేక పోరాటాలు నిరసనలు చేశారు. కానీ చట్ట సభల్లో విమర్శలు చేసుకున్న అవి సహేతుకంగా ఉండేవే తప్ప ప్రజా చీత్కారాలు మూట కట్టుకునేవి కాదని విజ్ఞుల అభిప్రాయం. కానీ రాష్ట్ర విభజన తరువాత చట్ట సభలంటే గౌరవ మర్యాదలు పూర్తిగా మంట కలిసి పోయే విదంగా తయారు అయ్యాయని చెప్పక తప్పదం లేదు.ఇందులో ప్రజల కోసం పోరాడుతున్నారా లేక ప్రజా సమస్యల ముసుగులో తమ ఉనికిని కాపాడుకొని మళ్ళీ అధికారం కోసం ఆరాటపడుతున్నార నేది స్పష్టంగా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.నీవు నేర్పిన విద్యే కదా నీరజాక్ష్య అన్నట్లు 2014 లో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శాసనసభ సమావేశాలు బహిష్కరించి పాదయాత్ర చేసి ప్రజా తీర్పుతో అధికారం చేపట్టారు.చేపట్టిన తొలినాళ్ళ నుంచి ప్రతిపక్ష పార్టీ పై దుమ్మెత్తిపోశారు. కేసులు ఇలా ఒకటి కాదు సభలో కూడా ఆనాడు వారు వ్యవహరించిన న దానికి భిన్నంగా వ్యవహారిస్తే అప్పటి ప్రతిపక్ష నేత టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సభను బహిష్కరించి ప్రజల్లోకి వెళ్లారు.కూటమి ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వైసీపీ పార్టీకి ప్రతి పక్ష హోదాకు సరిపడా బలం లేకుండా తీర్పును పొందారు. మళ్లీ కేసులు మొదలు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ వైరుధ్యాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పుడు బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నా ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన పార్టీ సభకు హాజరు కావడం లేదు.ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమంకు శ్రీకారం చుడితే మంచిదే కానీ ప్రజలు ఎన్నుకున్న విధానం ఇక్కడ అమలు జరగడం లేదన్నదే కదా ప్రజాస్వామ్య వాదుల ఆవేదన. చట్ట సభల్లో కి రాకుండా చట్టసభల పట్ల ఇలాంటి తీరు ఉంటే సమాజానికి ఈ రాజకీయ నాయకులు ఏమి మేలు చేస్తారని ప్రజలు విశ్వసించాలో అర్థం కానీ పరిస్థితి దాపురించింది ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో. ఇలాంటి పరిస్థితి నుంచి రాజకీయ వ్యవస్థ ఎప్పుడు మారుతుందో మరి వేచి చూడాల్సిందే.

# అత్తమీద కోపం దుత్తమీద చూపించినట్లుగా ఉంది

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయమని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికారపక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశమన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదనీ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదన్నరు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. మహిళలపై దాడులు ఆగడం లేదు. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందాను అరికట్టలేదు. ఐదు నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం వైకాపాకి ప్రజలు ఇస్తే... ప్రతిపక్షం ఇస్తేనే వస్తాం అనడం సిగ్గు చేటంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలని ఇంగితం కూడా లేకపోవడం బాధాకరమన్నారు. 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితం అయినా.. కుంగిపోలేదు. మీ లెక్క హోదా కావాలని మారం చేయలేదు. 26 మంది సభ్యులతో సభలో ప్రజల పక్షంగా నిలబడ్డాం. ఎన్నో సమస్యలపై ఆనాడు టీడీపీ ప్రభుత్వానికి చుక్కలు చూపించింది కాంగ్రెస్ పార్టీ. 2014లో కేంద్రంలో 44 సీట్లకే పరిమితం అయినా, 2019లో 52 సీట్లే వచ్చినా ప్రతిపక్ష హోదా కావాలని అడగలేదు. హోదా లేకున్నా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు ప్రజా సమస్యలపై తమ గొంతు వినిపించారు. నియంత ప్రధాని నరేంద్ర మోడీ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారని గుర్తుచేశారు. దేశ ప్రజల సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా మారింది. ఇప్పటికైనా మీ పిచ్చితనాన్ని పక్కన పెట్టీ అసెంబ్లీకి వెళ్ళండి. కూటమి నిర్లక్ష్యాన్ని ఎండగట్టండి. అసెంబ్లీకి వెళ్ళే దమ్ము ధైర్యం లేకుంటే వైకాపా శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయండి. అప్పుడు ఇంట్లో కాదు.. ఎక్కడైనా కూర్చుని తాపీగా మాట్లాడుకోండి అంటూ మండిపడ్డారు.

# పాయకాపురంలో పుస్తకావిష్కరణ జరిగిందా..?

మొదటిపేజీ తరువాయి

అయితే ఇతగాడు గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు తన వాలిపోతున్న వయస్సు ను ఏమాత్రం పట్టించుకోకుండా ఏదో ఒక కొంపలో చిచ్చు పెడితే ఇతగాడి అక్కడ తన ఏలుబడి సాగించా లనే కుయుక్తి పన్ని అసలు పాయకాపురం లో పుస్తకావిష్కరణ జరగక పోయిన అసలు సంబంధం లేని వారిని ఇందులోకి లాగి అక్కడ మహిళల దుస్తులు హవా భావాలపై అసభ్యంగా మాట్లాడినట్లు అందుకు ఈ మేధావి ఆవేదన చెందినట్లు అక్కడ ఇతగాడి సలహాలు సూచనలు కావాలని కోరినట్లు కోతలు కోసి చివరికి అవన్నీ కారుకూతలు కూసినట్లు కథలు అల్లి కొంపలు కూల్చే కార్యక్రమంకు కంకణం కట్టుకున్నారు.అయితే పూర్తి స్థాయి లో చర్చిం చగా అదంతా ఒక బుర్రకథ అని తేలింది. కళాకారులు అంటే ఒక రూపాయి వస్తే తమ కుటుంబ ము బాగుంటుందనే కోరికతో కంఠం లేక పోయినా ఆ కళా సంస్థ ఇచ్చే మర్యాద గౌరవం బట్టి కార్యక్రమంలో పాల్గొంటారు. కానీ కొన్ని సంస్థల బలహీనత చూసి తాను లేకపోతే ఆ సంస్థలు ముందుకు సాగవన్న ధోరణిలో అనేక కండిషన్స్ పెట్టి కళారంగం లో చిచ్చు పెట్టి కళారంగంకు మాయని మచ్చ తెచ్చేది ప్రత్యక్షంగా పరోక్షంగా ఇతగాడే అన్నది తెలిసిన కేవలం రూపాయి చూసి రూపాన్ని భరించి ఆ రూటు లోకి కొన్ని కళా సంస్థలు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. రూపాయి ఇవ్వకుండా అదే పది పాటలు పెద్ద ఫోటోలు వేస్తే అటువంటి కలసంస్థల అధినేత ల కాళ్ళు మొక్కిన తప్పు లేదన్నది కొంతమంది పేద కళాకారుల వాదన. చూడాలి ఈ కళారంగానికి పట్టిన గ్రహణం ఎన్నడూ వీడుతుందా అని.

శాసనసభ బీఏసీ సమావేశంలో ముఖ్య మంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు అన్నారు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చ జరపడం సభ్యుల బాధ్యత. 1995లో తెల్లవారుజామున 4 గంటలకు ముందు రోజు రాత్రి భోజనం చేసిన సందర్భాలు ఉన్నాయ్. కాబట్టి ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్ గా తీసుకోవాలి. చీఫ్ విప్, విప్ లను రేపు ఖరారు చేస్తాం అన్నారు.ఇక శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి.

# రూ.2,94,427.25 కోట్లతో బడ్జెట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25 కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ మరియు 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు.

**వివిధ శాఖలకు కేటాయింపులు ఇలా ఉన్నాయి**

యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ- రూ. 322 కోట్ల
పోలీసు శాఖ- రూ. 8,495 కోట్లు
పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ. 687 కోట్లు
రవాణా, రోడ్లు, భవనాల శాఖ- రూ. 9,554 కోట్లు
ఇంధన శాఖ - రూ. 8,207 కోట్లు
పరిశ్రమలు, వాణిజ్య శాఖ- రూ. 3,127 కోట్లు
జలవనరుల శాఖ- రూ 16,705 కోట్లు
గృహ నిర్మాణ శాఖ- రూ. 4,012 కోట్లు
పురపాలక పట్టణాభివృద్ధి శాఖ- రూ. 11,490కోట్లు
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ- రూ. 16,739 కోట్ల
వైద్యారోగ్య శాఖ - రూ. 18,421 కోట్లు
ఉన్నత విద్యాశాఖ- రూ. 2,326 కోట్లు
పాఠశాల విద్యాశాఖ- రూ. 29,909 కోట్లు
నైపుణ్యాభివృద్ధి శాఖ- రూ.1,215కోట్లు
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ- రూ. 4,285కోట్లు
షెడ్యూల్ కులాల సంక్షేమం- రూ. 18,497 కోట్లు
షెడ్యూల్ తెగల సంక్షేమం- రూ. 7,557 కోట్లు
బీసీల సంక్షేమం - రూ. 39,007కోట్లు
అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం- రూ. 4,376కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలకు- రూ. 11,855 కోట్లు

పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో ఏపీ ఎదుర్కొంటున్న సవాళ్ళు వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల దుర్వినియోగం రాష్ట్ర వనరుల మళ్ళింపు;లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడంకేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం కేంద్ర ప్రాయోజిత పథకాలనిధుల మళ్ళింపు పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదలస్థానిక సంస్థల నిధుల మళ్ళింపుఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలువివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలుప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు ఇంధన రంగ విధ్వంసంబ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు చేశారని అన్నారు.

# 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళిక

**అవకాశాల కల్పనతో సంపద సృష్టి :- సీఎం చంద్రబాబు నాయుడు**

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047పై పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

విజన్-2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :-

రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యం అవుతుందని....తద్వారా వచ్చిన సంపదను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని సీఎం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని...నేడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అసవరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047పై సచివాలయంలో పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. విజన్ 2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విజన్ 2047పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ గా సిఎం చంద్రబాబు, కో ఛైర్మన్ గా టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ఉన్నారు. సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు హాజరయ్యారు. విజన్ 2047పై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను చంద్రబాబు వారితో పంచుకున్నారు. వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తమ పాలసీలపై తన ఆలోచనలు, అనుభవాలు చెప్పారు. "ఇప్పుడు టెక్నాలజీ మరింత అడ్వాన్స్డ గా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయి. ఏపీలో సహజ వనరులు, మానవ వనరులు, మౌళిక సదుపాయాలు, హైవేలు, ఎయిర్ పోర్టులు ఉన్నాయి. కొత్త ఆవిష్కరణలకు, కొత్త ఆలోచనలకు మేం వేదికగా ఉండాలి అనుకుంటున్నాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాం....ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం" అని సీఎం అన్నారు. నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో పని చేశామని....నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుడులుకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని...వీటికి తోడు బెస్ట్ పాలసీలు కూడా ప్రకటించామని సీఎం తెలిపారు. వీటి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.ఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్, టీవీఎస్ కంపెనీ చైర్మన్ వేణు శ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమల్ గ్రూప్ చైర్మన్ అజయ్ పిరమల్, రెడ్డీ ల్యాబరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డితో పాటు పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక

**రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు**

## గుర్రం జాషువా కవితతో ప్రసంగం ప్రారంభించిన మంత్రి రైతుకు పాదాభివందనం చేస్తున్నానన్న అచ్చెన్నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముక వంటిదని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో సోమవారం ఆయన రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 62 శాతం జనాభా వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడిందని చెప్పారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు. భూసార పరీక్షలకు తిరిగి ప్రాధాన్యమిస్తున్నామని.. ఇందు కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తామని చెప్పారు. రైతులకు విత్తనాలు, సూక్ష్మ ఎరువులు రాయితీపై అందిస్తున్నామన్నారు. ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

**వ్యవసాయ బడ్జెట్ పూర్తి వివరాలు**

రాయితీ విత్తనాలు - రూ.240 కోట్లు
భూసార పరీక్షలకు - రూ.38.88 కోట్లు
విత్తనాల పంపిణీ - రూ.240 కోట్లు
ఎరువుల సరఫరా - రూ.40 కోట్లు
పొలం పిలుస్తోంది - రూ.11.31 కోట్లు
ప్రకృతి వ్యవసాయం - రూ.422.96 కోట్లు
డిజిటల్ వ్యవసాయం - రూ.44.77 కోట్లు
వ్యవసాయ యాంత్రీకరణ - రూ.187.68 కోట్లు
అన్నదాత సుఖీభవ - రూ.4,500 కోట్లు
రైతు సేవా కేంద్రాలకు - రూ.26.92 కోట్లు
వడ్డీ లేని రుణాలకు - రూ.628 కోట్లు
ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ - రూ.44.03 కోట్లు
వ్యవసాయ శాఖ - రూ.8,564.37 కోట్లు
ఉద్యాన శాఖ - రూ. 3469.47 కోట్లు
పట్టు పరిశ్రమ - రూ.108.4429 కోట్లు
పంటల బీమా - రూ.1,023 కోట్లు,వ్యవసాయ మార్కెటింగ్ - రూ.314.80 కోట్లు,సహకార శాఖ - రూ.308.26కోట్లు
ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం - రూ.507.038 కోట్లు
ఉద్యాన విశ్వవిద్యాలయం - రూ.102.227 కోట్లు
ఉచిత వ్యవసాయ విద్యుత్ - రూ.7241.30 కోట్లు
ఉపాధి హామీ అనుసంధానం - రూ.5,150కోట్లు
ఎన్టీఆర్ జలసిరి - రూ.50 కోట్లు,నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ - రూ.14,637.03 కోట్లు,శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం - రూ.171.72 కోట్లు,మత్స్య విశ్వవిద్యాలయం - రూ.38 కోట్లు,పశుసంవర్ధక శాఖ - రూ.1,095.71 కోట్లు,మత్స్య రంగం అభివృద్ధి - రూ.521.34 కోట్లు కేటాయించారు.

అక్టోబర్,



ప్రజాభూమి

కాకినాడ/రాజమహేంద్రవరం

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం

ప్రజా భూమి జగ్గంపేట



ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పరివర్తన స్థలములో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత రత్న మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి అసమాన విద్యావేత్త గొప్ప పాత్రికేయులు రాజనీతి జ్ఞతకు పర్యాయపదంగా నిలిచిన మేధోసంపన్నుడు బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాషా కోవిదుడు ఒక దూర దృష్టి గల మహా పరిపాలకుడు స్థిత ప్రజ్ఞుడిగా ఆయన చిర కీర్తిని పొందారు స్వాతంత్ర సమరంలో ఎంతో సుడికైనా పాత్ర వహించారు ఉచిత విద్యను అందరికీ అందేలా కృషి చేశారు తాను మరణించేవరకు దేశం కోసమే ఆయన జీవితాన్ని త్యాగం చేశారని అని ఆయన సేవలను కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో పులి ప్రసాద్ మాదారపు వీరబాబు సూరపురెడ్డి నరేష్ రాజనాల శ్రీను వడ్లపాటి జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్మ

### అన్ని విధాల ఆదుకుంటారని హామీ ఇచ్చిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం టౌన్ రెండో వ వార్డులో ఇటీవల దీపావళి బాణసంచా ఇంటిపై పడి పూర్తిగా దగ్ధం మయినది. పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మ గారు మంటల్లో పూర్తిగా దగ్ధమయిన ఇంటిని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎలా జరిగింది ఏమిటి అని వివరాలు తీసుకుని, 10 వేల రూ.లు ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా వర్మ మండల తహసిల్దారు వారితో మాట్లాడుతూ దీపావళి బాణసంచా పడి పూర్తిగా మంటల్లో దగ్ధమయిన చల్లా శివ ఇండ్లు, వారికీ ప్రభుత్వం తరుపున న్యాయం చేయాలనీ, వారికీ స్థలం కేటాయించి, హౌసింగ్ లోన్ సదుపాయం అందించి, ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అదృష్టం సొత్తు ఎవ్వరికి ఏమి కాలేదు, ఇంటికి సంభందించిన డాక్యుమెంట్ పేపర్స్, ఇంటికి సంభందించి విలువైన వస్తువులు మంటల్లో కాలిపోవడం జరిగింది, చాలా నష్టం వాటిల్లింది, సుమారుగా 8 లక్షలు నష్టం జరిగి ఉంటుందని అంచనా, ఆ కుటుంబంలో పట్టాలు పొందే అర్హులు ఇద్దరు కలరని, వారికీ ప్రభుత్వం నుండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు, ఇలా జరగడం చాలా భాదకారమని అన్నారు. పండుగ సమయాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, అదే విధంగా బాధితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ సహకారాలు అన్ని అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సోము సత్యనారాయణ, పిల్లి చిన్న, కోరుప్రోలు శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.

## డి పాల్ స్కూల్, ఉక్కునగరం తరుమిత్ర క్లబ్ - మొక్కల పంపిణీ.

ప్రజా భూమి గాజువాక



తరుమిత్ర ఎకో క్లబ్ నిజంగా పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపుతోంది. ప్రకృతిని చెట్లను ప్రేమించడం పట్ల మరింత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం (కూర్మన్నపాలెం) లో "గో గ్రీన్!! గ్రీన్‌ని విస్తరింపజేయండి!! మరిన్ని మొక్కలు నాటండి."అనే స్ఫూర్తిదాయకమైన నినాదం తో 3000 మొక్కలను ప్రజలకు పంపిణీ చేస్తూ అద్భుతంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిలుగా స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేశవరావుఅతిథిగా గాజువాక నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె. నరసింగరావు బోండా జగన్ (టీడీపీ 87వ వార్డు కార్పొరేటర్ మరియు జిల్లా కార్యదర్శి) గొలకోటి సోమన్న (78వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉక్కునగరం) , మరియు పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమానికి విచ్చేసి,విజయవంతం చేసిన ముఖ్య అతిథులకు పాఠశాల ప్రిన్సిపాల్ డా. అనీష్ మాథ్యూ ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే తరుమిత్ర ప్రతిజ్ఞను నిర్వహిస్తూ వాలంటీర్లు ప్రమాణం చేశారు. ఈ ప్రతిజ్ఞ భూగోళాన్ని కాపాడుకోవడంలో మన బాధ్యతను గుర్తు చేస్తుంది.

## ఉద్దండపురంలో కన్నుల పండుగగా లక్ష బిళ్వార్చన పూజ

ప్రజా భూమి ప్రతినిధి నక్కపల్లి

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో గురు స్వాములు పాలూరి చక్రరావు, పాలూరి నారాయణరావు,శీతాల బాబురావు, వెలంశెట్టి శ్రీను, వీరంరెడ్డి రమేష్,మురళీ కృష్ణల ఆధ్వర్యంలో గురు వర్యులు చంటి గురు స్వామి పర్యవేక్షణలో ప్రముఖ అర్చకులు ప్రదీప్ శర్మ మంత్రోచ్ఛరణతో హరి హర సుతుడు అయ్యప్ప స్వామి వారి లక్ష బిళ్వార్చన పూజ,18వ పడి పూజ అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం గ్రామ పుర వీధుల గుండా అయ్యప్ప స్వామి భక్తులు కోలాహలంగా పేటతుళ్ల ఆడడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది. ఈ సందర్భంగా ప్రదీప్ శర్మ,చంటి స్వామిలు మాట్లాడుతూ అయ్యప్ప మాలాధారణ విశిష్టత,అయ్యప్ప స్వామి పూజా విధానం గురించి స్వాములకు వివరించారు. శరీరాన్ని,మనసుని అదుపులో ఉంచుకుని సన్మార్గంలో పయనింపచేసేదే అయ్యప్ప దీక్ష అని స్వాములకు వివరించారు. ఈ పూజలో ఉద్దండపురం గ్రామ అయ్యప్ప భక్తులతో పాటు పరిసర గ్రామాల అయ్యప్ప స్వాములు పాల్గొని పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి శరణు ఘోష వినిపించారు. వచ్చిన స్వాములకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

## కార్తీక మాసంలో దానాలు పుణ్యఫలం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆధ్యాత్మిక సాధనకు కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని ఈ మాసంలో దానాలు చేస్తే అత్యంత పుణ్యఫలం లభిస్తుం దని ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు కార్యాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరిం చుకుని పోలీసు శాఖ ఉద్యోగి దిలీప్ కుమార్ సౌజన్యంతో వృద్ధులకు నూతన వస్త్రాలు, భోజన ప్యాకెట్లు పంపిణీ జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో ప్రాతకాలపు స్నానం, దీపం, వ్రతం, సమారాదన జాగరణలు, ఉపవాసం, అన్నదానం ఇటువంటివన్నీ భక్తి తత్వాన్ని పెంచడంతోపాటు జన్మజన్మంత్ర పాపాల్ని పోగొడుతుందని శిరీష తెలిపారు. దిలీప్ కుమార్ శివ కేశవులు ఇద్దరికీ ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ భగవంతుని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఐ ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పది రూపాయలకే పసందైన భోజనం!సంవత్సరం పొడవునా ఇక్కడ భోజనాలు ఏర్పాటు.

**కార్తీక సోమవారం వృద్ధులకు ప్రత్యేక భోజనాలు.**

**నెలలో ప్రతీ నాల్గవ మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం.**

**సుఖీభవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు నాగిరెడ్డి.**

ప్రజాభూమి, రామచంద్రపురం.

స్థానిక పాత బస్టాండ్ దగ్గర గల సుఖీ భవ చారిటబుల్ ట్రస్ట్ నందు కేవలం 10 రూపాయలకే ప్రతి రోజు వృద్ధులకు,దివ్యాంగులకు,నిరు పేదలకు వారు తిన్నంత పసందైన భోజనాన్ని అందిస్తుంటే భోజనం చేసిన ప్రతీ ఒక్కరూ అన్నదాత సుఖీభవ అంటూ వెళుతూ ఉంటారు. కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఈరోజు ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేసినట్లు సుఖీ భవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న వెల్లడించారు. గత 5 సంవత్సరాలుగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు 10 రూపాయలు తీసికొని సంవత్సరం పొడవునా నిర్విరామంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇక్కడ సమీపంలో అన్న కేంటిన్ తెరిచినప్పటికీ సుఖీభవ





ట్రస్ట్ నిత్య అన్న దానాన్ని ఆపకపోవడం విశేషం. అన్న కేంటిన్ ప్రారంభించిన దగ్గర నుంచీ సుఖీభవకు జనం తాకిడి పెరిగిందని, నిర్వాహకులు చెబుతున్నారు. ఈమహత్తర కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమానికి తమ వంతు చేయి అందిస్తారని నాగిరెడ్డి వెంకన్న తదితరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కురెళ్ళ సూర్య ప్రకాశం,దూళిపూడి ప్రభాకరరావు,సత్తి జైపాల్, జగ్గంపూడి కృష్ణ,యాగా దుర్గారావు,చోడాబత్తుల అచ్చయ్య పాల్గొన్నారు.

**ప్రతీ నెలా నాల్గవ మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు.**

ఇదిలాఉండగా ఇంతటితో ఆగకుండా మాధవసేవే మానవ సేవగా భావించి మరో అడుగు ముందుకు వేసి ప్రతీనెలా నాల్గవ మంగళవారం ప్రముఖ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులు అందజేస్తున్న ఘనత ఇక్కడ సుఖీ భవ చారిటబుల్ ట్రస్టుకు దక్కుతుంది.ట్రస్టు నిర్వాహకులు కోరిక మేరకు శిభిరంలో తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్,ప్రముఖ వైద్యులు అల్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,మరో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొప్పిశెట్టి వీర వెంకట సత్య నారాయణ, తదితర వైద్య బృందంతో వందలాది మంది రోగులకు వైద్య సేవలు అందించడం చుట్టుపక్కల పలు గ్రామాల ప్రజల మన్ననలు పొందంతూ ముందుకు కొన సాగుతున్న సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయకం.

## అబుల్ కలాం ఆజాద్ విద్యా వ్యాప్తికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి.

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

భారతరత్న, భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధి, విద్యావ్యాప్తికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి అన్నారు. సోమ వారం ఆజాద్ 137వ జ యంతిని, మైనారిటీ సంక్షేమ, జాతీయ విద్యా దినోత్స వాలను పురస్కరించుకొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్ప గుచ్ఛాలతో ఘనంగా ని వాళులర్పించారు ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఆజాద్ పోరాట స్ఫూర్తి వెలకట్టలేనిదన్నారు. తన దూరదృష్టితో విద్యావ్య వస్థను పటిష్టం చేసేందుకు ఆయన చేసిన కృషి అనిర్వ చనీయమన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో తన జీవితాన్ని దారపోసారన్నారు. పత్రికా విలేఖరి నుంచి విద్యా శాఖ మంత్రిగా వివిధ దశల్లో వివిధ రంగాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్ల లందరికీ ఉచిత నిర్బం ధం, బాలికా విద్య మరియు మాధ్యమిక విద్య, వృత్తిప రమైన శిక్షణ యొక్క వైవిధ్య కరణకు పెద్దపీట వేశా రన్నారు. కనీసం ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి యొక్క జన్మహక్కని విద్య లేకుండా పౌరుడిగా తన విధులను పూర్తిగా నిర్వర్తిం చలేడన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించా రు. పిల్లలే రేపటి తరం భవిష్యత్తని. వారిని బాగా చదివించాలని సూచించా రు. అందరూ బాగా చదువు కోవాలని, గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. మానవులకు విద్య ఉజ్వల భవిష్యత్తునిస్తుందని, విద్య అనేది రహస్యంగా దాచి పెట్టబడిన ధనం వంటిదని



విద్యయే సకల భోగాలను, కీర్తినీ ప్రసాదిస్తుందన్నారు. దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన స్వాతంత్ర్య భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబరు 11ను జాతీ య విద్యాదినంగా జరుపు కుంటున్నామన్నారు. నిర్దిష్టమైన విద్యను అందిం చడానికి పలు పథకాలను తీసుకొచ్చాడన్నారు. ఆయన మార్గద ర్శకత్వం నాయక త్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ విద్యా మం త్రిత్వపు శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిందన్నారు. దేశం లో ఉన్నత సాంకేతిక విద్య పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారు తుందనడంలో ఎటు వంటి సందేహం లేదని మౌలానా ఆజాద్ ఆనాడే తెలిపారన్నా రు. చివరిగా ముస్లిం మత పెద్దలను మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మం లో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని డి.వీరవేణి ఉప విద్యాశాఖ అధికారి జి.సూర్య ప్రకాశం, ముస్లిం మత పెద్దలు ఉపాధ్యాయులు విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

## కాకినాడ జిల్లాలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు..

### -మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్వతంత్ర సమరయోధుడిగా, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలోని ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్, ఇతర మత పెద్దలు సత్కరించారు. ఉర్దూ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలకు గుర్తుగా ఆయన పుట్టినరోజును ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా దేశ మొత్తం జరుపుకుంటున్నామన్నారు. . హిందూ, ముస్లిం



ఐక్యతకు కృషి చేయడంతో పాటు మైనారిటీల విద్య, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారని ఆయన తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సునీల్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, అడల్ట్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వి.త్రిమూర్తులు, ముస్లిం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ జవహార్ ఆలీ, ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు సైయద్ద్ సాలార్, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బర్మా కాలనీలో మహమ్మద్ రఫీ గురువు ఆధ్వర్యంలో గందోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ రేచర్ల పేట బర్మా కాలనీలో వేచి ఉన్న దర్బార్ గౌస్ ఆజాంలో మహమ్మద్ రఫీ గురువు ఆధ్వర్యంలో గందోత్సవం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహమ్మద్ రఫీ గురువు మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరలు పైబడి ఈ గందోత్సవ పూజ నిర్వహిస్తున్నామని ఈ పూజ కార్యక్రమంలో భారీ స్థాయిలో మహిళలు హాజరయ్యి కురాన్ చదువుతారని దాని అనంతరం భక్తులతో గంధోత్సవ ఊరేగింపుతో కొత్తపేట,రామకృష్ణారావు పేట రేచర్ల పేట మీదుగా గందోత్సవ పూజ దర్గాకి చేరుకుంటుందని,ఈ గందోత్స పూజ చేయడం వల్ల ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో




ఆయురారోగ్యాలతో ఉంటారనీ రఫీ గురువు తెలిపారు. పూజా అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

2024- 25 రాష్ట్ర వార్షిక బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం సమపాళల్లో ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు దగ్గరగా ఉందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రూ.2.94 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగింద న్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆదాయార్జన మార్గా లు చూపి సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వ కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రిగా విశేష అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే రీతిలో బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నికలలో హామీ నిచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయింపు జరిగిందన్నారు. సామాజిక పింఛన్లు, దీపం పథకం, అన్న క్యాంటీన్ వంటి పథకాల నిర్వహణకు భారీగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు 16 వేల 739 కోట్లు కేటాయించడం మంచి పరిణామం అని అన్నారు. గ్రామాలలో రోడ్ల అభివృద్ధి చెందుతాయని అడబాల తెలిపారు.

## సిప్ అబాకాస్ అంతర్జాతీయ పోటీల్లో బహుమతులు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కలకత్తాలో ఆదివారం జరిగిన సిప్ అబాకాస్ ఇంటర్నేషనల్ కాంపిటీషన్లో కాకినాడ విద్యార్థులకు బహుమతులు లభించాయి. సినిమా రోడ్లో ఉన్న అధినేత దారా శ్రీరామ్ ప్రకాష్ సిప్ అబాకాస్ సెంటర్ నుండి వివిధ స్థాయిలలో పోటీలో ఆరుగురు పాల్గొన్నారు. పీకేకే. సత్యశ్రీ మొదటి బహుమతి, యమ్.ఆలీ, బి.సత్య శశాంక్, వై.రిషికేష్,మూడవ బహుమతులు సాధించి విజేత లుగా నిలిచారు. డి. కౌశిక్, బి.రమణాశిష్ విజయం సాధించారు. వీరిని పలువురు అభినందిం చారు.

ప్రజాభూమి



## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పోలవరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన కూటమి హామీలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. పెన్షన్ తప్ప ఏ పథకం అమలు కావడం లేదని ఈ విధానం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. మండల కన్వీనర్ చోడెం దుర్గ మాట్లాడుతూ ఏజెన్సీలో వందలాది ఎకరాలు ఏడబ్ల్యూడి భూములు ములుగుతున్నాయని, ఈ భూములన్ని గిరిజనేతరులు చేతుల్లో ఉన్నాయని, ఈ భూములపై ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహిస్తే ప్రతి భూమిలేని గిరిజనులకు ఎకరం చొప్పున పంచవచ్చని పేర్కొన్నారు. బుట్టాయగూడెం పరిసర ప్రాంత ఇంటి స్థలం లేని పేద గిరిజనులకు మూడు సెంట్లు చొప్పున ఈ ఏడబ్ల్యూడి భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సన్నద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బేతి కిషోర్, మల్లేశ్వరరావు, ముత్యాలమ్మ, వెంకటేశ్వరరావు, వీరమ్మ, పాల్గొన్నారు.

## అక్షరాస్యత కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలి

### - మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతి

ప్రజాభూమి,బుట్టాయగూడెం



అక్షరాస్యత కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టి, సత్ఫలితాలను సాధించాలని ఎంపీడీవో జ్యోతి అన్నారు. దానికి మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం ఉల్లాస్ అక్షరాస్యత మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలన్న, జీవన నాణ్యత మెరుగుపరచు కోవాలన్న వయోజనకు విద్య అవసరమనిఅన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులను విద్యావం తులుగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. వయోజన విద్య ఏలూరు జిల్లా నోడల్ ఆఫీసర్ కెవివి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ మండలంలో 270 మంది అభ్యాస కులైన వయోజనులు ఉన్నారని, వారిని నాలుగు నెలల్లో అక్షరాస్యులుగా తయారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పద్మావతి, మండల ఎంఆర్పి సిహెచ్.బాబురావు, సీసీలు, వాలంటరీ ట్రైనర్స్ 27 మంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం ప్రచార ప్రజాపోరు సమావేశాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రజల సమస్యల సాధన కోసం ప్రజాపోరు సమావేశాల ద్వారా నవంబర్ 8 నుంచి 14 వరకు, సమావేశాలు నిర్వహించటం, 14న ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ, సోమవారం రేఖపల్లి గ్రామంలో ప్రజాపోరు సమావేశాన్ని సిపిఎం నాయకులు నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని తక్షణమే నిత్యవసరధరలు తగ్గించాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా విఆర్ పురం మండలంలో పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 14వ తారీఖున స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో జరిగే ధర్నాకు ప్రజానికం అందరు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్ మూర్తి, శ్రీరపు తాతబాబు, శాఖా కార్యదర్శి వేటగాని సూరి, నాగేశ్వర్రావు, గణపతి, నరేష్, వెంకన్నబాబు, వినోద్, చిన్న, సత్తిబాబు, పోసి, రవి, రాజు, కల్లి రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో విద్యార్థిని,విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ వై ఆర్ కె

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో బస్సుల కోసం వేచి ఉన్న విద్యార్థినీ,విద్యార్థులతో జగ్గంపేట సిఐ వైఆర్కె కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం సాయంత్రం జగ్గంపేట మండల పరిధిలోని మోడల్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించిన కౌన్సిలింగ్ లో జగ్గంపేట సీఐ వై ఆర్ కె మాట్లాడుతూ కాలేజీ ముగిసిన తర్వాత మీరంతా జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో బస్సులు కోసం వేచి ఉండే సమయంలో ఆకతాయి, అల్లరి చిల్లరగా వ్యవహరించడం, బస్సులు వచ్చిన సరే తరువాత బస్సులో వెళ్దాం లే అని తోటి స్నేహితులతో ముచ్చట్లు పెట్టడం,ఇతర అంశాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ముఖ్యంగా కాంప్లెక్స్ ఆవరణంలో బస్సుల కోసం వేచి ఉన్న తరుణంలో లవ్ ట్రాప్లు నడిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతోపాటు ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు...జగ్గంపేట కాంప్లెక్స్ లోపల బయట ఆవరణ మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదంతా స్థానిక పోలీస్ స్టేషన్లో అబ్జర్వేషన్ జరుగుతుందన్నారు.. .ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని,కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.అటువంటి కేసుల్లో ఇరుక్కుంటే మీ ఆధార్ ఆన్లైన్ ద్వారా మీ భవిష్యత్తుకి ఇబ్బంది ఎదురవుతుందన్నారు...అదేవిధంగా కొన్ని ఊర్లకు సంబంధించి బస్సులు ఆలస్యంగా వస్తున్నాయని పోలీసులకు విద్యార్థులు తెలియజేయడంతో సీఐ వై ఆర్ కే ఏలేశ్వరం డిపో మేనేజర్ గారితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు...మీరంతా కేవలం చదువుల పైన దృష్టి పెట్టి చక్కగా చదువుకొని మీ యొక్క కాలేజీలకు, మీ ఊరికి, కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు...ఈ సమావేశంలో జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు, స్థానిక పోలీస్, ఆర్టీసీ కాంప్లెక్స్ సిబ్బంది ఉన్నారు...



## నిర్వాసితులను పట్టించుకోని ప్రభుత్వాలు

**మండలం మొత్తాన్ని యూనిట్ గ తీసుకోవాలి**
**నిర్వాసితుల ప్రతి సమస్యను పరిష్కరించాలి**
**డిసెంబర్ 10న విలీన మండలాల నిర్వాసితులతో ఎటపాకలో భారీ సదస్సు**
**పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి - కృష్ణ చైతన్య**

ప్రజాభూమి, వేలేరుపాడు




ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఈరోజు బండ్ల బోరు గ్రామంలో తాటి దుర్గారావు అధ్యక్షతన ఆ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్ నిర్వాసిత సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వాలు మారిన నిర్వాసితులకు న్యాయం జరగటం లేదని వాపోయారు. మండలం మొత్తాన్ని పోలవరం ముంపులోకి తీసుకోవాలన్నారు. లేకుంటే వరద ప్రభావం ఎలా ఉంటుందో గత అనుభవాలు తెలియజేసే యన్నారు. నిర్వాసితుల సమస్యలు పదేపదే చెబుతున్న పట్టించుకోక పోవడం సరైన చర్య కాదన్నారు. 2017 సంవత్స రంలో చేసిన సర్వేని ఆధారంగా చేసుకుని ప్యాకేజీల ఇస్తే యువత ఎంతో నష్టపోతారని అన్నారు. అర్హులైన వందల కుటుంబాలను అనార్హులుగా పేర్కొని వారికి తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. వెంటనే ప్రతి గ్రామంలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**విలీల మండలాలు మహాసదస్సు -** ఆంధ్రప్రదేశ్లో కలిసిన ఏడు మండలాల పోలవరం నిర్వాసితులతో డిసెంబర్ 10న ఎటపాకలో మహాసదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు ఎన్ని పోరాటాలు చేయటానికైనా భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. నిర్వాసితులకు అండగా భవిష్యత్తులో చేయవలసిన పనులపై కార్యచరణ జరుగుతుందన్నారు. తరలించేనాటికి ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి నిర్వాసిత కుటుంబానికి అన్ని ప్యాకేజీలు ఇవ్వటంతో పాటు పునరావాసం కల్పించడం అక్కడ ఉపాధి చూపించా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

**జనరల్ బాడీ సమావేశం :-** ఈనెల 18న సిపిఐ మండల జనరల్ బాడీ సమావేశం ఉదయ నగర్ లో నిర్వహిస్తామని అక్కడే పలు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనలు అనేక ఏళ్లుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలన్నారు. పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాలను బలోపేతం చేయటంపై వారు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై శాఖల వారు దృష్టి సారించాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శికి 300 మంది పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు.

**నూతన గ్రామ శాఖ ఎన్నిక :-** సమావేశం అనంతరం బండ్లబోరు గ్రామ నూతన శాఖ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా తాటి దుర్గారావు సహాయ కార్యదర్శిగా కట్టి రాంబాబు సోడే రాజు కోశాధి కారిగా కరాటం బొందులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్ కురిమెళ్ళ వెంకటేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు మడివి కామయ్య, పెర్ల వెంకటేశ్వరరావు ఏఐవైఫ్ మండల కార్యదర్శి బంధం నాగేశ్వరావు, కట్టి రాంబాబు, కారం ముత్యాలరావు, కాకా ముత్యాలరావు, కారటం బోండు, కాకా గంగా, కారం మంగా, వంగపండు తులసి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెం ఎంఈఓ ఆఫీస్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించి ఎంఈఓ -1 తెల్లం బాబురావు, ఎంఈఓ -2 నరేంద్ర రాయ్ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించలనే మంచి లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతుందని అన్నారు, కానీ మంచి లక్ష్యంతో ప్రారంభించిన ఇటువంటి ఈ పథక లక్ష్యానికి తగ్గట్టుగా పటిష్టంగా అమలు చేయాలని, అమలుకు తగిన బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 23 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజన పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 85,000 మంది కార్మికుల పనిచేస్తున్నారని తెలిపారు. ఈ పథకంలో పని చేస్తున్న వారు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు ఎక్కువగా ఉన్నారు, వీరికి రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల్లోని మహిళలని, ఏడు నుండి ఎనిమిది గంటల పాటు పనిచేస్తున్నారని అన్నారు. వీరికి సకాలంలో వేతనాలు రాక అప్పులు చేసి ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారని, మూడు వేల రూపాయలు వేతనంతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా నూతన మెను చార్జీలు ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి 20 రూపాయలు మెనూ చార్జీలు పెంచిన తర్వాత డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం నూతన మెనూ అమలు చేయాలని కోరారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, వర్కర్లకు 12 నెలలు వేతనాలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని,రెండు నెలలకు ఒకసారి వర్కర్లతో ఎంఈఓ సమావేశాలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనురాధ, దుర్గ, శాంతకుమారి, మరియమ్మ,సత్యవతి, సోమలమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు పసరు మందు వైద్యం చేయరాదు

### (ఐటీడీఏ పీవో అపూర్వ భారత్)



ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఏజెన్సీ ఏరియాలో నాటు మందు పసరు మందు వైద్యాలు చేస్తున్న వైద్యులు చిన్న పిల్లలకు పసరు మందు వైద్యం చేయి రాదని పసరుమందు వైద్యంతో పిల్లలకు ప్రాణాంతకం అవుతుందని, ఎవరైనా మీ వద్దకు పసరు మందు వైద్యం కొరకు పిల్లల్ని తీసుకొని వస్తే, వారిని ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని, చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ సూచించారు. సోమవారం చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ చింతూరు డివిజన్ లోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న మూలిక (పసర మందు) వైద్యం చేస్తున్న సాంప్రదాయ నాటు) వైద్యులకు, చింతూరు ఐటీడీఏ సమావేశ మందిరం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు చింతూరు డివిజన్ లోని వివిధ గ్రామాల నుండి హాజరైన సుమారు 90 నుంచి 100 మంది సాంప్రదాయ (నాటు) వైద్యులను ఉద్దేశించి ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నేడు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య సేవలు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉందని, అటువంటప్పుడు పసరు మందు వైద్యం చేయటం ఏమిటని పసరు మందు వైద్యులను ప్రశ్నించారు. మీరు గ్రామాలలో ఉన్న చిన్న పిల్లలకు పసర మందుతో చికిత్స చేయరాదని, మీరు పసర మందు తయారు చేసే విధానంలో పసర మందు కలుషితమై పిల్లలకు ఇతర వ్యాధులు సోకే ప్రమాదము ఉన్నదని, తదుపరి శ్వాస సంబందిత వ్యాదులకు దారి తీసి పిల్లలు మరణించే అవకాశం ఉందని తెలిపారు. పసర మందు శిశువు ఏడ్చేటప్పుడు నోటితో తినిపించడం వలన శిశువు లకు పొలమారి పసర మందు ఊపిరి తిత్తులలోకి వెళ్లి శిశువు మరణించే అవకాశం ఉన్నదని తెలియచేసినారు, చిన్న పిల్లలను మీ దగ్గరికి తీసుకొని వచ్చినప్పుడు బొడ్డు చుట్టూ వాతలు పెట్టరాదని తెలిపారు. మూలిక (పసర మందు) వైద్యం కొరకు ఎవరైనా మీ దగ్గర చికిత్స కొరకు పిల్లలను తీసుకొని వస్తే దగ్గర లోని ఆరోగ్య ఉప కేంద్రానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా, చింతూరు, కూనవరం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని, లేదా క్షేత్ర స్థాయి సిబ్బందికి తెలియచేయాలని తెలియచేసినారు. సమావేశానికి హాజరైన నాటు వైద్యులను ఉద్దేశించి %జఎజ%, చింతూరు చిన్నపిల్లల వైద్య నిపుణులు %ణతీ%.శ్రీ హర్ష గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు అనారోగ్యానికి గురైన పిల్లలను నాటు వైద్యుల దగ్గరకు వెళ్లకుండా వైద్య శాలకు రావాలని సూచించారు. ఇండ్లలో రెండు మూడు రోజులు ఆలస్యం అవడం, తరువాత నాటు వైద్యం చేస్తున్న మీ దగ్గరకు ఇంకొక రెండు మూడు రోజులు ఇలా మొత్తం వారం రోజులు తరువాత హాస్పిటల్స్ కు తీసుకు రావడం వలన చిన్న పిల్లలు అనారోగ్యం క్షీణించడం ఒకవేళ మీరు పిల్లలకు నాటు మందు తో చికిత్స అందించినా, పిల్లలకు అధిక మోతాదు వలన పిల్లలు మరణాలకు గురవుతున్నారు అని తెలియచేసారు. కావున మీరు సాధ్యమైనంత వరకు చిన్న పిల్లలకు నాటు వైద్యం చేయకుండా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా చింతూరు, కూనవరం సామాజిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని తెలియ జేశారు. చింతూరు సి హెచ్ సి మినీ ఎస్ ఎన్ సి యూ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉమర్ మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు హాజరు అయిన నాటు మందు వైద్యులకు అవగాహన నిమిత్తం మినీ ఎస్ ఎన్ సి యూ లో డాక్టర్ దగ్గర నాటు మందు త్రాగించి ఆరోగ్యం క్షీణించి పిల్లలను తీసుకు వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడుతూ తీసిన ఫోటోలు, వీడియోలు, ఆ పిల్లకు ఆరోగ్యం సీరియస్ అయిన దృశ్యాలను వారికి అవగాహన నిమిత్తం చూపించారు. వి.ఆర్.పురం ఎస్.ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి, గ్రామాల్లో చంటి పిల్లల మరణాలకు కారణమైనట్లైతే, అట్టి వారి పై కేసులు నమోదుచేసి, జైళ్ళకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య, చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం చిన్నపిల్లల వైద్యానిపుణులు డాక్టర్ శ్రీహర్ష, ఏ టీ డబ్ల్యు ఓ సుజాత, చింతూరు ఐ సి డి లు సూపెర్వైసర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం

### - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి




ఏలూరు ప్రజాభూమి,

కూటమి ప్రభుత్వం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.94 లక్షల కోట్లతో పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పతనం అంచుల్లోకి నెట్టిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పునరుజ్జీవం పోయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల స్వర్ణాంధ్ర కల సాకారం చేయడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్సీపీ సర్కార్ అరాచకాల వల్లే రాష్ట్ర ఆర్థిక రథం అగాథంలో కూరుకుపోయిందని, మళ్లీ గాడిన పెట్టే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఉన్నత విద్య, ఆరోగ్య రంగం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించడం అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కీలకమైన పాఠశాల విద్యాశాఖకు తగిన ప్రాధాన్యం కల్పించడాన్ని స్వాగతించారు. కీలకమైన నైపుణ్యాభివృద్ధి శాఖకు నిధులు కేటాయించడం వల్ల ఉద్యోగ ఉపాధి కల్పన మెరుగుపడుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం, జలవనరుల శాఖ, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఇంధనరంగం , పర్యావరణ అటవీశాఖ, యువజన, పర్యాటక, సాంస్కృతిక, పోలీసు శాఖకు నిధుల నిధుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తమ ప్రభుత్వం తీర్చుకుంటుందని ఎంపీ స్పష్టం చేశారు.

## కనీస మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

### జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకనీస మౌలిక వసతుల ఏర్పాటుపై దృష్టి సారించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. మండలంలోని లక్ష్మదుగూడెం పంచాయతీ కృష్ణాపురంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో, త్రాగునీటి సమస్య పరిష్కారానికి సాయి చంద్రమోహన్ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకున్నారు. ఈ సమస్య పరిష్కారానికి సాయి చంద్రమోహన్ సూచనల మేరకు, స్థానిక సర్పంచ్ మడకం రామలక్ష్మి ఆధ్వర్యంలో సత్యసాయి వాటర్ పైపులైన్ ద్వారా నీటి కొళాయి ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తో పాటు, బుట్టాయిగూడెం మండల జనసేన ఉపాధ్యక్షుడు తీగల గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సునీల్ , మరియు డిజిటల్ అసిస్టెంట్ దొర, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ

# గొల్లప్రోలులో శానిటేషన్ వర్కర్ల ధర్నా

ప్రజాభూమి, గొల్లప్రోలు




గొల్లప్రోలు నగర పంచాయతీ శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య సిబ్బంది నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నా ను ఉద్దేశించి సిఐటియు నాయకులు కె చిన్న నందీశ్వరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది పని చేసేందుకు పనిముట్లు కల్పించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పనిముట్లు కావాలని అనేకమార్లు ఇతర సమస్యలతో పాటు మున్సిపల్ అధికారులకు వినతులు యిచ్చి ధర్నాలు చేసినా మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తూ వచ్చాయన్న వచ్చారన్నారు. చెత్త తీసుకువెళ్లే మూడు రిక్షాల ఇనుప బండి కూడా రిపేరుకు వచ్చిందని,అలాగే చెత్త తరలించేందుకు వ్యాను సెల్ఫ్ మోటర్ పోయిందని తెలిపారు. బ్లౌజులు, శానిటేషన్ చెప్పులు, చెత్త తీసేందుకు వంకీలు గళ్ళ చీపుర్లు ఇవ్వాలని అనేకమార్లు కోరినా అధికారులు పట్టించుకోవడంలేదని ముఖ్యంగా జనాభా పెరుగుదలకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. చనిపోయిన బంగారు రాము కుటుంబానికి గత ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇస్తాం అని చెప్పిందని దానిని త్వరగా ఆ కుటుంబానికి ఇప్పించాలని కోరారు.ఈ ధర్నాలో శానిటేషన్ వర్కర్స్ నాయకులు నీలాపు ఏసమ్మ , బి, సత్యవతి, సిహెచ్ వి ,రమణ, సిహెచ్, రామారావు, రాజు జి రాజులు రాజమోహన్, పోలమ్మ , సింహాచలం వెంకటలక్ష్మి. ఇశాఖ. రవి. దివ్యవాణి పాల్గొన్నారు.

## అదిగో సమస్య... ఇదిగో పరిష్కారం యనమల రాజేష్ ఒరవడి

ప్రజా భూమి తుని



సీనియర్ తెలుగు దేశం నేత యనమల రాజేష్ ఎమ్మెల్యే యనమల దివ్య ఆశయ సాధనలో ముందడుగు వేస్తున్నారు. ఓవైపు పార్టీ యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ క్షేత్ర స్థాయిలో గట్టి పునాదులు నిర్మిస్తున్న యనమల రాజేష్ ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకు తీసుకెళ్ళి సమర్ధ నాయకత్వం బాధ్యతలు భుజానేసుకున్నారు.మరో వైపు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు.ప్రజా వినతులు స్వీకరించి తనపరిధిలోఉండే సమస్యలను పరిష్కరించి ప్రజా మెప్పు పొందుతున్నారు.తన పరిధి దాటిన సమస్యలను ఎమ్మెల్యే యనమల దివ్య దృష్టికి తీసుకెళ్ళి సంబందిత శాఖాధిపతుల నోటీసులో పెట్టి పరిష్కార చర్యలు చేపడుతున్న యనమల రాజేష్ తీరు ప్రశంసలందుకుంటున్నాయి.అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్న రాజేష్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం వెల్లువెత్తుతుంది.

## సాంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం సాంస్కృతి ఫౌండేషన్ గ్రామ కన్వీనర్ పంపిన ప్రసాద్ సహ కన్వీనర్ పెనుబోతుల సత్తిబాబు మరియు ఏలేశ్వరం ధర్మ ప్రచారక్ కూరాకుల రాజా మహిళ ప్రముఖ్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం సోమవారం తెల్లవారు జామున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తమరాల.సత్యవతి బౌద్ధిక్ ప్రముఖ్ జీలకర్ర. సుధీర్ వ్యవస్థప్రముఖ్. పలివెల రాజేంద్ర కార్యవాహక ప్రముఖ్ . పాఠంశెట్టి . ప్రసాద్ సాంస్కృతిక ప్రముఖ్ మలిరెడ్డి. గంగా నాగేశ్వరావు కోలాటం ప్రముఖ్ గండి.అంజి తదితరులు గ్రామంలో కార్తీక మాసం పదవరోజు సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా సంస్కృతి ఫౌండేషన్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తోట దుర్గాప్రసాద్ తోట చక్రధర్,మహిళల మాతృమూర్తులు పిల్లలు పెద్దలు అనేక ధార్మిక సంస్థల హిందూ బంధువులు పెద్ద ఎత్తున నగర సంకీర్తన లో పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన రామలింగేశ్వర స్వామి ఆలయం




ప్రజాభూమి, గొల్లప్రోలు

కార్తీక మాసం 2వ సోమవారం కావడంతో గొల్లప్రోలులోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటికి టలాడింది. తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున ధ్వజస్తంభం వద్ద, ఆలయ ప్రాంగణంలోనూ కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు ఎప్పటికప్పుడు ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెద్ద బాబి ఆధ్వర్యంలో భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే దుర్గాడలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం, తాటిపర్తి గ్రామంలోని శ్రీ అపర్ణ సమేత నాగేశ్వర స్వామి ఆలయంలోనూ, చేబ్రోలు గ్రామంలోని శ్రీ పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలోనూ భక్తులు కార్తీక మాస పూజలు నిర్వహించారు.

## చిల్లంగి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి పోటేత్తిన భక్తులు

ప్రజా భూమి కిర్లంపూడి



పవిత్ర కార్తీక మాసంలో రెండవ సోమవారం పురస్కరించుకొని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల చిల్లంగిలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి,శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.ఓం నమఃశివాయ, హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో భోళా శంకరుని భక్తి శ్రద్ధలతో పుజించారు.ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయాల్లో తెల్లవారుజామునుండే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.అర్చకులు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# పదవుల పందేరంలో ఉమ్మడి జిల్లా బేష్ :కూటమిలో రాజకీయ సమతుల్యం

## రధ సారధులకు యనమల కంగ్రాట్స్

పారుపల్లి నవీన్ ప్రజా భూమి ప్రతినిధి

తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంటే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు పదవుల పందేరంలో ముందు వరసలో నిలుస్తుంది.1983లో ఎన్టీఆర్ కేబినెట్లో యనమల రామకృష్ణుడు లభించిన ప్రాధాన్యతతో తూర్పు గోదావరి జిల్లా పదవుల పందేరంలో అప్రహిత జైత్రయాత్ర కొనసాగుతోంది. ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో పార్టీ కోసంఅహర్నిశలు శ్రమించిన నాయకగణానికి సముచిత గౌరవం దక్కింది. అలాగే సుశిక్షితులైన నాయకులు కూడ పార్టీని విజయపథం వైపు నడిపించడంలో మెరుపు తీగలే. అందుచేతనే తెలుగు దేశం పార్టీ కొలువుదీరితే నాయకులకు పదవులు వాటికవే తన్నుకొస్తాయి.తాజా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అదే పంథా కొనసాగింది.ఈదఫా ఉమ్మడి తూర్పు గోదావరికి ఐదు నామినేట్ పదవులు దక్కాయి.రాజకీయ సమతుల్యం పాటించిన కూటమి ప్రభుత్వం నాలుగింటిలో ఒక పదవిని జనసేన ఖాతాలో జమ చేయగా మూడు పదవులను తమ్ముళ్ళకు కట్టబెట్టింది.మరో కీలక పదవి చాగంటిని వరించింది.కాకినాడ, రాజమండ్రి, అమలాపురం అర్బన్ అథారిటీ చైర్మన్లను నామినేట్ చేసిన ప్రభుత్వం అధ్యాత్మిక ప్రవచన కర్తకు కేబినెట్ హోదా కల్పించింది.నైతిక విలువలు పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం బాధ్యతను చాగంటికి అప్పగించి కోటేశ్వర్వరావును ప్రత్యేక సలహాదారుగా నామినేట్ చేసింది.

కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి జనసేన మెడలో పడింది.ఆపార్టీలో కీలక నేత తుమ్మల బాబు కుడా చైర్మన్ గా నియమితులైయ్యారుపులిమేరుకు చెందిన బాబు 1994లో తెలుగు దేశం పార్టీ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేసారు.తదనంతరం పెద్దాపురం నియోజకవర్గంలో రాజకీయ చక్రం తిప్పిన బాబు జనసేన ఆవిర్భావం నుంచి పవన్ అడుగుల్లో అడుగులు కలిపారు.2024లో కూటమి అభ్యర్థి విజయం వెనుక ఈయన ఉన్నారు.ఈయన సేవలను గుర్తించి కుడా బాధ్యతలు అప్పగించారు.అలాగే తెలుగు దేశం సీనియర్ నేత అల్లాడ స్వామి నాయుడు.1983లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం పొందిన స్వామి నాయుడు కోనసీమలో పట్టున్న నేతగా ఎదిగారు.పదవుల కోసం వెంపర్లాడని నాయుడు పార్టీ కోసం సర్వశక్తులు ఒడ్డారు. సీనియర్‌కు అగ్రతాంబూలం ఇచ్చిఅమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి స్వామి నాయకుడి అప్పగించడంపై కోనసీమలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా భావించి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేసిన మరో నేత బొడ్డు వెంకటరమణ చౌదరి. ఈయనరాజా నగరం నుంచి పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే ఈ సెగ్మెంట్‌ను జనసేనకు కేటాయించారు. రాజమండ్రి ఎంపీకి వెళ్దామనుకుంటే అదీ కూడ బీజేపీకి వెళ్ళింది.అయినా ఏమాత్రం నిరుత్సహ పడకుండా కూటమి అధికారం లోకి రావాలన్నా సంకల్పంతో పని చేసారూ వెంకటరమణ చౌదరి.అందుచేతనే ఆయన నిస్వార్థం సేవలను గుర్తించిన చంద్రబాబు.... చౌదరికి రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవికి నామినేట్ చేసారు.ఈయన నియామకంపై రాజా నగరంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.బారీ ఎత్తున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.అలాగే మరో నేత కుడి పూడి సత్తిబాబు .ఈయన కూడ పార్టీలో కీలక నేతే.ఈయనకుశెట్టి బలిజ కార్పోరేషన్ చైర్మెన్ పదవి అప్పగించారు.

### యనమల కంగ్రాట్స్

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి ప్రభుత్వ పదవులకు నామినేట్ అయిన నేతలకు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు శుభాకాంక్షలు తెలిపారు.ఆద్యాత్మికప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,రూడ చైర్మెన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,కూడ చైర్మన్ తుమ్మల బాబు, శెట్టి బలిజ కార్పోరేషన్ చైర్మెన్ కుడిపూడి సత్తిబాబు లకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన యనమల కూటమి ప్రభుత్వ లక్ష్య సాధనలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.పార్టీకి నిస్వార్ధ సేవలు అందించిన వారికి భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుంది న్నారు

## పయ్యావుల బడ్జెట్ బేష్ సంక్షేమం అభివృద్ధికి సూచిక - రాష్ట్ర బడ్జెట్ పద్దులపై యనమల వ్యాఖ్య

ప్రజా భూమి తుని



ఎన్డీయే కూటమి ప్రజల ఆశలు ఆకాం క్షలు నెరవేర్చే దిశగా ప్రణాళికా యుతం గా పనిచేస్తుందని శాసన మండలిలో అధికార పక్ష నేత యనమల రామ కృష్ణుడు అన్నారు.బడ్జెట్ అనేది సంక్షేమం, అభివృద్ధిని రెండింటినీ సమ తుల్యం చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సర్ణాంధ్రప్రదేశ్ సాధించేలా తన బడ్జెట్ ను పొందిపరిచారని కితాబునిచ్చారు.అభివృద్ధి ఎక్కడఉంటుందో సంక్షేమం అక్కడ ఉంటుందని పేర్కొన్న ఆయన ఈ రెండింటిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కు రూపకల్పన చేసినట్టు కనబడుతుంది న్నారు. అన్నిటికీ మించి తమ ప్రభుత్వం ముందు ఉన్న ఐటీ, ప్రభుత్వ రుణం వంటి సవాళ్లను అధిగమించేందుకు కేశవ్ బడ్జెట్ సూచిస్తుందని యనమల పేర్కొన్నారు.

## ఆంధ్రా భద్రాద్రి ఆలయానికి ద్విభాష్యం శ్రీనివాసరావు రూ. 100116 విరాళం

### ఆయన కుటుంబ సభ్యులని ఘనంగా సన్మానించిన కమిటీ సభ్యులు

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకొని నరేంద్ర గిరి కొండపై నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి నూతన ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళంగా పిఠాపురం మండలం గోకివాడ మాస్టర్ ద్విభాష్యం సూర్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని సత్యవతి,వారి కుమారుడు,కోడలు శ్రీనివాసరావు శర్మ,రామలక్ష్మి,మనువడు, మనువరాలు ఫణి శ్రీ ధర్మ శాస్త్రా,వెంకట పద్మావతి రాణి దంపతులు,ముని మనవరాలు లాస్య ప్రియ కలిసి 100116 రూపాయల నగదును విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకి అందచేశారు.ఈ సందర్భంగా వారిని ప్రముఖ పురోహితులు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ కమిటీ సభ్యుల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రత్తిపాడులో పంచాయితీ కార్యదర్శిగా సేవలందించిన తాను శ్రీరాముని సంకల్పంతో 100116 రూపాయలు విరాళంగా ఇచ్చానని,నా వంతు ఆలయ నిర్మాణానికి ఉడత భక్తిగా దాతల నుండి విరాళాలు సేకరించి ఇస్తానన్నారు.సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మితమవుతున్న ఈ ఆలయానికి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ విరాళాలు ఇచ్చి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,రెడ్నం రాజా,పత్రి రమణ,మదినే నూకరాజు,నేతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కొల్లులో గ్యాప్ పొలం బడి కార్యక్రమం

ప్రజా భూమి కిర్లంపూడి




కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలో గల ముక్కొల్లు గ్రామంలో వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాప్ పొలంబడి క్షేత్ర దినోత్సవం కార్యక్రమానికి వ్యవసాయ సంయుక్త సహాయకులు ఎన్. విజయకుమార్ పాల్గొని గ్యాప్ పొలంబడి ద్వారా ఆరోగ్యవంతమైన పంటలు పండిస్తూ మేలైన దిగుబడిలో సాధించాలని రైతులతో చర్చించుట జరిగింది.పొలంబడి సూత్రాలను పాటించుట ద్వారా పొలంలో రైతుకు మేలు చేసే మిత్ర పురుగులను రక్షించుకుంటూ సేంద్రియ పద్ధతిలో సాగు చేయటం వలన ఆరోగ్యవంతమైన అధిక దిగుబడిన సాధించు అని ప్రయోగాత్మకంగా పొలంబడి ద్వారా నిరూపించబడుతుందని, క్షేత్రస్థాయిలో నిర్వహించిన పొలంబడి రైతుతో రసాయనిక రైతు పద్ధతికి సేంద్రియ పొలంబడి పద్ధతికి ప్రయోగాత్మకంగా రైతు ద్వారా ఎవరైనా తీసుకుని వ్యత్యాసాన్ని మిగిలా రైతులకు చూపించడం జరిగింది.అనంతరం ఎఫ్టిసిడిడి హరి మాట్లాడుతూ రైతులు మంచి వ్యవసాయ ఉత్పత్తిలో సాధించుట పొలంబడి వల్లే సాధ్యమని రైతులకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో ఉత్తమ పొలంబడి రైతులను ఎంపిక చేసి వారిని ఎన్ విజయ్ కుమార్ సత్కరించుట జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్దాపురం ఏడిఏ ఎం.దైవ కుమార్ ఎఫ్టిసి ఎడిఎ మాధవి,ఎఫ్ టి సి ఎంఎవో సంజయ్, మండల వ్యవసాయ అధికకారిణి జోకా అమృత, ఎఈవో ఆకుల సురేష్ మరియు కిర్లంపూడి మండలంలో గల గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ జెడ్ఎఫ్ ఎన్ బి సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## శంఖవరంలో పారిశుద్ధ్యం మెరుగుకు పర్వత సురేష్ చొరవ



ప్రజాభూమి శంఖవరం :

మండల కేంద్రం శంఖవరంలో ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి, మురుగు నీటి కాలువలు కూడా చెత్తతో నిండి పోవడంతో ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ చూపిన చొరవతో చెత్త తొలగింపు, కాలువల్లోని చెత్త తొలగింపు ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాలతో పర్వత సురేష్, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు స్వయంగా క్షేత్ర స్థాయిలో కూలీల దగ్గరే ఉండి, కాలువలను తీయించారు. అనంతరం శంఖవరం గ్రామంలో గల శివాలయంలో పవిత్ర కార్తీక మాసంలో ఏర్పాట్లు పరిశీలించారు. అలాగే గ్రామంలోని పారిశుధ్యం మెరుగుకు తగు చర్యలు నిమిత్తం పర్యటించిన పర్వత సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని పాత బస్టాండ్ వద్ద ఆర్ అండ్ బి రహదారిపై గల కల్వర్ట్ ధ్వంసం కావడంతో తరచూ వాహన చోదకులు పడిపోయి ప్రమాదానికి గురి కావడం జరుగుచుండడాన్ని స్థానికులు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. దీనిపై ఆయన ఆర్ అండ్ బి ఇఇ దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి డిఇను ఇఇ ఆదేశించినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజల్లో కూడా చైతన్యం రావాలని, ఇండ్లలోని చెత్తను కాలువల్లో వేయడం తీవ్ర తప్పిదమన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డు లోపల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం జగ్గంపేట గ్రామానికి చెందిన కేంగం రమణ, కేంగం రామకృష్ణ సోదరులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయలకే భోజనం అందిస్తుంటే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు రద్దు చేస్తే రెండు సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. మళ్లీ టిడిపి ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే పేదలకు భోజనం టిఫిన్ అందిస్తున్నారని జగ్గంపేటలో కూడా త్వరలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటివరకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తామని ఈవారంకేంగం రమణ, కేంగం రామకృష్ణ సోదరులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, కేంగం రామకృష్ణ, వేములకొండ జోగారావు, మారిశెట్టి గంగ, బద్ది సురేష్, కోడూరి రమేష్, ప్రేమ స్వరూప్ బుజ్జి, పంపనబోయిన అప్పాజీ, దార్ల నానాజీ, పుర్రె వీరబాబు, గొర్రెల వీరబాబు, వానశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





## జగ్గంపేటలో మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ కు ఘనస్వాగతం

ప్రజా భూమి జగ్గంపేట

మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ కి జగ్గంపేట లో ఘన స్వాగతం. వరుణ్ తేజ్ నటించిన మట్కా సినిమా ప్రమోషన్ లో భాగంగా సోమవారం జగ్గంపేట విచ్చేశారు. శ్రీ వీరాంజనేయ ఫిలిమ్స్ అధినేత కొత్త చిన్న వీరభద్రరావు , బూర్లు సాయి ఆధ్వర్యంలో వరుణ్ తేజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ , తుమ్మలపల్లి చందులు వరుణ్ తేజ్ కు సాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ జగ్గంపేట రావడంతో మెగా అభిమానులు ఆయనతో ఫోటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## అన్నప్రసాద వితరణ స్ఫూర్తిదాయకం !
### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, రామచంద్రపురం.



అన్న ప్రసాద వితరణ స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు వెళ్లాలని చిన్నతనం నుండి నేర్పించాలని తెలుగు దేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీపద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన గాంధీనగర్ చిల్డ్రన్ హోమ్ లో జరిగిన శివకుమార్ కుమార్ కుమార్తె హరిప్రియ జన్మదిన వేడుకలు సందర్భంగా భోజన ఏర్పాట్లు పెన్ను పెన్సిల్ తదితరు వస్తువులు బహుకరించడం జరిగింది .ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని నింపుతాయని ప్రతి ఒక్కడు చెడుదారులు వెళ్లకుండా ఇటువంటి హోముల్లో చిన్నారులు మధ్య చేసుకోవడం తనకు ఆనందంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి తెల్లగాని వీరభద్రరావు కోశాధికారి వరప్రసాద్ దంగేటి సత్తిబాబు ఏం వివి సత్యనారాయణ వెంకటేష్ అబ్బో ఒకసారి వాసన్ శెట్టి శశికళ వాసంశెట్టి నందగోపాల్ హరిప్రియ పింకీ రమాశ్రీ వెంకట సాయి స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాదలో బారి అన్నదాన సమారాధన

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి ఉండి వీరభద్ర శర్మ బ్రాహ్మత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల సహకారంతో వందలాది మంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం గుడిలో గీపారాధన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామి వారికి కళ్యాణం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాదలో చురుగ్గా జలజీవన్ మిషన్ పనులు!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఇటీవల లాంచనంగా ప్రారంభిం చిన జలజీవన్ మిషన్ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.సుమారు 68 లక్షల వ్యయంతో చేపడుతున్న జల జీవన్ మిషన్ పనులు సమీక్షించిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పనులు వేగవంతంగా కోనసాగుతున్నట్లు తెలియజేసారు.జల జీవన్ మిషన్ పథకంలో జరుగుతున్న పనులను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు దగ్గర ఉండి పర్యవేక్షించారు.ప్రతీ ఇంటికీ ఉచితంగా త్రాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఈ పథకం తొందరలోనే హసన్ బాద గ్రామానికి కార్యరూపం దాల్చునున్నట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయనికి వెండి శఠ గోపురం బహుకరించిన జీను పెద్ద రాంబాబు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం సీతానగరంలో నిర్మాణం అవుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి రావులమ్మ తల్లి గుడి ధర్మకర్త జీను పెద్ద రాంబాబు, వారి కుమారుడు జీను వెంకటేష్ వెండి శఠ గోపురం బహుకరించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి కమిటీ పెద్దలు ఈర్పిన వెంకట శ్రీనివాస్ కి అందించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో గ్రామ పెద్దలు సహకారంతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి నిర్మాణం పూర్తయిందని నవంబర్ 17వ తేదీ విగ్రహ ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవం, భారీ అన్న సమారాధన జరుగుతాయని తెలియజేశారు. ఈ ఆలయానికి వెండి శఠ గోపురం అందించిన జీను పెద రాంబాబు కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు సింగం ఫణీంద్ర, ఆముదాల బుల్లి రాజు, చంద్రు సాయి వీర కృష్ణ, సందళ్ల శివ సాయి కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## ఆదిత్య లో "శ్రీ సహస్ర చండీ యాగం" ఏర్పాట్లు పూర్తి

ప్రజాభూమి గండేపల్లి.



సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం నందు ఈనెల 12 నుండి 16వ తేదీ వరకు చతుర్వేద పారాయణ పురస్సర "శ్రీ సహస్ర చండీ యాగం" నిర్వహించనున్న విషయం విధితమే అయితే యాగానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదిత్య విద్యాసంస్థలు వైస్ చైర్మన్, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. యాగశాల యాగానికి కావలిసిన అన్ని ఏర్పాట్లు చేశామని ది.12 తేదీ మంగళవారం ఉదయం 5-00 గం. నుండి పూజలు ప్రారంభించ బడతాయని గణపతి పూజ,పుణ్యాహావాచనం, దీక్షా దారణ,గోపూజ, యజ్ఞ శాల సంస్కారం,అఖండ దీపారాధన రుద్రాభిషేకం, చండీ హోమం,చండీ పారాయణ,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోష తో మర్మోగనున్నదని ఐదవ రోజు మహా పూర్ణాహుతి అన్న సమారాధన జరుగుతుందని సాయంత్రంశ్రీ ఉమా మహేశ్వర శాంతి కళ్యాణం వేదాశీర్వచనం,వివిధ హారతులతో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాలు ఐదు రోజులు భక్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు మరిన్ని వివరాల కోసంచక్రవర్తి.ఫోన్ 77318 86664 నంబర్ లో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**నామినేషన్ దాఖలకు చివరి తేది నవంబర్ 18**
**పోలింగ్ తేదీ నవంబర్ 5 వ తేది ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ**
**ఎన్నికల ప్రవర్తన నియమామలని అనుసరించడం జరుగుతుంది. జిల్లా పరిధిలో 21 ఎమ్ సీసీ బృందాలు**
**తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు, 2904 మంది ఓటర్లు**
**- కలెక్టర్ పి. ప్రశాంతి**





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ శాసన మండలి ఉప ఎన్నికల షెడ్యూలు ను ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.సోమవారం సాయంత్రం కలెక్టరు ఛాంబర్ లో శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లా పరిధిలోని టీచర్స్ ఎమ్మెల్సి స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూలు విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లడుతూ, పూర్వపు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా కాకినాడ జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు . ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా – జిల్లా రెవిన్యూ అధికారి (డి ఆర్వో) సహాయ రిటర్నింగ్ అధికారి గా వ్యవహరిస్తారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 20 పోలింగు కేంద్రాలలో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. 18 మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రెండు పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 2904 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కాగా పురుషులు 1597 , మహిళలు 1307 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని పేర్కొన్నారు.ఈ నోటిఫికేషన్ కు అనుగుణంగా రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కాకినాడ వారు నోటిఫికేషన్ విడుదల చేసియున్నారు. సదరు నోటిఫికేషన్ ను అనుసరించి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, తహసిల్దార్ వారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు మరియు పోలింగ్ స్టేషన్లు నందు ప్రచురించడమైనది. పూర్వపు తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు ది:నవంబర్ 4 తేది నుండి అమలులో వున్నది. జిల్లాలో 21 ఎమ్ సి సి బృందాలను టీములు వేయడమైనదని తెలియ చేశారు.జిల్లాలో మొత్తం 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చెయ్యగా ప్రతి మండలం ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం అర్బన్ రెండు పోలింగు కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధులపై తర్ఫీదు ఇచ్చుటకు 06 మంది మాస్టర్ ట్రైనర్లు ను నియమించడమైనదని తెలిపారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఏపి శాసన మండలి ఉప ఎన్నికల నిర్వహణ షెడ్యూల్.నోటిఫికేషన్ జారీ నవంబర్ 11తేది. నామినేషన్లు వేయడానికి చివరి నవంబర్ 18తేది.నామినేషన్ల పరిశీలన నవంబర్ 19 తేది.అభ్యర్థుల ఉపసంహరణకు చివరి నవంబర్ 21తేది.పోలింగ్ డిసెంబర్ 5.తేది ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4.గంటల వరకు ఓట్ల లెక్కింపు డిసెంబర్ 9 తేదిన ఎన్నికల కోడ్ ముగిసే డిసెంబర్ 12 గురువారంఈ సమావేశానికి రాజకీయ పార్టీల తరపున తెలుగుదేశం ప్రతినిధులు ఎమ్. శివ సత్య ప్రసాద్ , బి. రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

## బడ్జెట్ సమావేశాల్లోపాల్గొన్న మంత్రి వాసం శెట్టి

ప్రజాభూమి, రామచంద్రపురం.



అసెంబ్లీ సమావేశాలలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మహాకూటమి ప్రభుత్వం జనరంజకంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

అసెంబ్లీలో రూ.2,94,427.25 కోట్లతో 2024-25 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.18,497 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.39,007 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.4,376 కోట్లు, మహిళ, శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖకు రూ.8,495 కోట్లు, పర్యావరణం అటవీశాఖకు, రూ.687 కోట్లు నైపుణ్యాభివృద్ధి శాఖకు రూ.1,215 కోట్లు, యువజన, పర్యాటక శాఖకు 322 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326, ఆరోగ్య రంగానికి రూ.18,421, పంచాయతీరాజ్ శాఖకు రూ.16,739, పట్టణాభివృద్ధికి రూ.11,490, గృహ నిర్మాణానికి రూ.4,012 కోట్లు, జల వనరుల శాఖకు రూ. 16,705 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు, ఇంధన రంగానికి రూ.8,207 కోట్లు, రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు, రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు, భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు, విత్తనాల పంపిణీకి రూ.240 కోట్లు, ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోందికి రూ.11.31 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.422.96 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## శెట్టిబలిజ మన సమారాధనకు ఆత్మీయ సమావేశం!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజవర్గం శెట్టిబలిజ కార్తీక వన సమారాధన,ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయుటకు నియోజకవర్గం శెటిబలిజ సంఘం పెద్దలు యువత సోమ వారం వెంకటాయపాలెంలో దివంగత పిల్లి అప్పారావు ఆడిటోరియం(బీసీ కమ్యూనిటీ హాల్) ఆవరణలో సమావేశం జరిగినది. ఈనెల 23 తేది శనివారం వెంకటాయ పాలెం బీసీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం వన సమారాధనఏర్పాటు చేయుటకు నిర్ణయించారు .ఈ కార్యక్రమంలోశెట్టిబలిజ నియోజకవర్గ తాత్కాలిక అధ్యక్షులు నరాల ఏడుకొండలు , శెట్టిబలి సంఘం నియోజకవర్గ పెద్దలు కట్టా సూర్యనారాయణ , కంచి సత్యానందం పాలిక అప్పారావు , పంపన నాగమణి కే .గంగవరం మండల పరిషత్ అధ్యక్షులు సర్పంచులు ఎల్లమెల్లి సతీష్ కుమారి ,వీరబోయిన సూరిబాబు, కట్ట గోవిందు ,రాయుడు వీర్రాజు, వాసంశెట్టి లక్ష్మీనారాయణ, కడలి రామకృష్ణ ,దంగేటి భద్ర రావు, నున్నబోయిన ప్రసాద్, గుబ్బల లక్ష్మీ గణపతి రావు, టేకుమూడి సత్యనారాయణ, (దంగేరు) వాసంశెట్టి శ్యామ్ మేడిశెట్టి ఇజ్రాయిల్ ,పంపన సుబ్బారావు, కొప్పిశెట్టిలక్ష్మణ్,ఎంపీటీసీ, కోట వాసుదేవ, బొక్క భద్ర రావు వాసంశెట్టి బూరయ్య, వాసంశెట్టి బాబురావు, వాసంశెట్టి జార్జి,అనుసూరి వెంకట రమణ, పిల్లి చందర్రావు,వాసంశెట్టి సత్యనారాయణ ,అత్యధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘ సోదరులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు ప్రారంభం

ప్రజాభూమి గండేపల్లి.





గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ప్రాంగణంలో కాకినాడ జె,.ఎన్. టి.యు.కె సెంట్రల్ జోన్ మెన్ విమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆదిరెడ్డి రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జె,ఎన్.టి.యు.కె స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా. జి. శ్యాం కుమార్,అంతర్జాతీయ అథ్లెటిక్ పి పి వరప్రసాద్, రాష్ట్ర పి ఈ టి అసోసియేషన్ నాయకులు నూకరాజు పాల్గొన్న ప్రారంభ సమావేశంలో డా.రమేష్ మాట్లాడుతూ రెండు రోజుల ఈనెల 11, తేదీలతో పాటు జరగనున్న వివిధ రకాల పోటీలు క్రీడాకారుల అందరూ మంచి క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి మంచి ప్రదర్శనతో విజేతగా నిలవాలని కోరారు. స్పోర్ట్స్ విభాగంలో గతంలో మంచి ప్రదర్శన చేసి గుర్తింపు పొందిన వారు నేడు వివిధ రంగాలలో మంచి స్థాయిలో ప్రభుత్వ రంగ సంస్థలు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొంది సేవలందిస్తున్నారు అని తెలిపారు. ఆదిత్య లో వరుసగా ఇది 10వ సారి ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశం ఇచ్చిన జె.ఎన్.టి.యు.కె వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని డా. రమేష్ ఆదిరెడ్డి అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు కోచ్ లకు ఫిజికల్ డైరెక్టర్ లకు అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. రవి మాట్లాడుతూ అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీ లో పాల్గొనేందుకు రాష్ట్రంలో గల వివిధ జిల్లాలకు చెందిన కళాశాలలకు చెందిన 350 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటు నట్లు చెప్పారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం క్రీడాకారుల వందన సమర్పణ చేయగా ముఖ్య అతిథులు బెలూన్లు వదిలి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ప్రో. వి. సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. రవి,వివిధ కళాశాల నుండి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్ లు క్రీడాకారులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన పోటీల్లో విజేతలకు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మెడల్స్ ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు.

## తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల వాక్ స్వాతంత్రపు హక్కును హరిస్తోంది
### మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ఎమర్జెన్సీ నాటి పాలను తలపిస్తుందని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం మార్గాన్ని ఎస్టేట్లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులను టిడిపి ప్రభుత్వ కాలరాస్తుందని విమర్శించారు. గతంలో రెడ్ బుక్కు పట్టుకుని ఎవర్ని వదిలేది లేదని లోకేష్ ఎన్నో అవాకులు చవాకులు మాట్లాడలేదా ?అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాట తీస్తా , నార తీస్తాను అనలేదా ? అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక డిక్టేటర్ షిప్ లో ఉన్నామా ? అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. 2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అప్పటి ఎన్నికలలో 50 శాతం ఓట్లు వచ్చేయని గుర్తు చేశారు. వైయస్ జగన్ సైకో జగన్ అంటూ ఎన్నోసార్లు మాట్లాడారని, మీపై ఎన్ని కేసులు పెట్టాలని అన్నారు. టిడిపి అఫీషియల్ పేజెస్ లో గత ప్రభుత్వంపై అబద్ధపు రాతలు రాశారని పేర్కొన్నారు. సాక్షాత్తు ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లలో ఎమ్మెల్యేలు బ్రాందీ షాపులు పై పర్సెంటేజీలు తీసుకుంటున్నారని ఆరోపించారని వివరించారు. ఫ్రీ ఇసుక ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. సాక్షాత్తు ఈనాడు పేపర్ లోనే రోడ్ కం రైల్వే బ్రిడ్జి వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దోపిడీ జరుగుతున్నట్లు పేపర్లో రాశారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యా యని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వం పై కామెంట్ చేసిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని వివరించారు. ఇంటూరి రవీంద్ర ను రాజమండ్రి స్టేషన్లో ఉంచారని అన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులు మర్చిపోమని అన్నారు. సోషల్ మీడియా వారియర్స్కు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లక్షల మంది వాలంటీర్లను గాలికి వదిలేసిందని విమర్శించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగంగానే వాటా అడిగారని ఆయన పై ఏ చర్య తీసుకున్నారని ప్రశ్నించారు. అమ్మకు బడి నాన్నకు బుడ్డి, సైకో జగన్ అంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడిన టిడిపి నాయకులపై ఏ చర్య తీసుకోవాలని ప్రశ్నించారు. అధికారం ఒకరి సొత్తు కాదని, ప్రతిదానికి లెక్క ఉంటుందని హెచ్చరించారు. డ్రైనేజీ నీరు నేరుగా గోదావరిలో కలుస్తుంటే భక్తులు పుణ్యస్నానాలు ఎలా చేస్తారని అన్నారు. ఈ సంఘటనపై 3 టౌన్ పోలీస్ స్టేషన్లో చేపల రాజు అనే వ్యక్తి తో కేసు పెట్టించారని అన్నారు. ఇన్ని కేసులు పెడతారో చూస్తామని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి గొంతుక విప్పుతామని అన్నారు. మూలగొయ్యిలో యువకుడుపై దాడి చేశారని ప్రత్యక్షంగా వీడియోలు కూడా ఉన్నాయని తెలిపారు. అయినా పోలీసుల వద్ద నుంచి స్పందన లేదని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా లేక ? నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్ పాలనలో ఉన్నట్టుందని అన్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ అనుసరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని హెచ్చరించారు. సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టులు చేసి, ఏ కోర్టులో హాజరు పరుస్తున్నారో కూడా తెలియటం లేదని అన్నారు.

## భారతరత్న అబ్దుల్ కలాం ఆజాద్ సేవలో చిరస్మయం

### జిల్లా.పాఠశాల.ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో స్వతంత్ర భారత దేశ మొట మొదటి విద్యాశాఖ మంత్రి స్వతంత్ర సమర యోధులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు బహుముఖ వజ్ర శాలి అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమం. ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు గొప్ప నాయకుల జీవితం ఆదర్శనీ యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ సయ్యద్ సమీఉల్లా బాష మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యక్తిగత విషయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## గోల్డ్ మెడల్ సాధించిన వాసవి విద్యానికేతన్ విద్యార్థి

### ప్రిన్సిపాల్ జి.రంగయ్య చేతుల మీదుగా వరుణ్ కు గోల్డ్ మెడల్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ నందు 8వ తరగతి చదువుచున్న వరుణ్ సౌత్ జోన్ సిలంబమ్ ఛాంపియన్షిప్ -2024 లో గోల్డ్ మెడల్ సాధించాడు. గుంటూరు లో జరిగినటు వంటి ఈ పోటీలు ఆంధ్ర ప్రదేశ్ సిలంబమ్ అసోషియేషన్ వారు నిర్వహించారు. అన్ని జిల్లాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా నుంచి జి. వరుణ్ పాల్గొని, గోల్డ్ మెడల్ సాధించారు మాకు ఎంతో సంతోషకరమైన విషయమని, ఇటు వంటి కళలు కనుమరుగు కాకుండా విద్యార్థులు నేర్చుకుని మెడల్స్ సాధించడం ఎంతో గర్వకారణమని ప్రిన్సిపల్ 7 2258 కె రంగయ్య కొనియాడారు. అలాగే ఏ.డి.కె రంజిత్ కుమార్. వైస్ ప్రిన్సిపాల్ నారాయణ లావణ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది సత్కరించి అభినందించారు. ఇంకా ఇటువంటి మెడల్స్ ను అందుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కళహాల నేపథ్యంలో కానిస్టేబుల్ ఆత్మహత్య.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా ఉంటూ ప్రస్తుతం డిఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మార్కాపురంమండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ జి మస్తాన్ (32) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు కుటుంబ కళహాలే కారణమని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సింది.

## దేవాలయ భూములను జెసిబితో తొలగిస్తున్న అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం భూములను అక్రమార్కులు నిర్మించుకున్న రేకుల షెడ్లను తొలగిస్తున్న దేవాలయ శాఖ అధికారులు సర్వే నెంబర్ 206 లోని 1.7 ఎకరాల విలువ చేసే భూముల్లో ఆక్రమణలు కూల్చివేసిన అధికారులు వైసిపి అధికారంలో ఉండగా ఇష్టాను సారంగాదేవాలయ భూములను ఆక్రమించు కొని వేలరూపాయలు. సంపాదిం చుకుంటూ పబ్బం గడుపుతున్నారు జెసిబితో ఆక్రమణలు తొలగించడంతో పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అభినందనలు తెలియజేశారు

## నగరంలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి..

### డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు.




సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 9 మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 50 వరకు అర్జీలు అందాయి. వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిలోచెడును వెతకకండి, ఆక్రమణల తొలగింపునకు సమర్థించండి

### వెలుగొండ ప్రాజెక్టు అంశంపై ఎలాంటి బహిరంగ చర్చకు అయినా సిద్ధం ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మీడియాసమావేశంలోమాట్లాడుతూ ఆక్రమణ ల తొలగింపు విషయంలో యావత్ పురప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఒక వైఎస్సార్సీపి నాయకులే మంచిలో చెడును వెతుకుతూ లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలలో అశాంతిని సృష్టిస్తు న్నారని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి. అన్నారు, స్థానిక జవహర్ నగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు, శనివారం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పాత్రికేయుల సమావేశంలో ఆవేశ పూర్వక అంశాన్ని తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీపై, నేతలపై అర్థంపర్థం లేని విమర్శలు చేశారని అన్నారు, విమర్శలలో నైతికత ఉండేలా ఆ నాయకులు చూసుకోవాలన్నారు,, వైకాపా పార్టీతో పాటు ఆ పార్టీ నేతలు ప్రతి అడుగు ప్రజలను మోసం చేసే దిశగానే వేస్తున్నారని అన్నారు, ఆక్రమణల తొలగింపులో వివక్ష చూపుతున్నామని పేర్కొనడం పట్ల శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితీవ్రంగా స్పందిం చారు, అధికారంలోకి వచ్చి నాలుగు నెలల కాలం పూర్తి అయిందని వివక్ష అంటూ పోతే ఆక్రమణల తొలగింపులో వైఎస్సార్సీపీ నాయకుల ఏ ఒక్క భవనం మిగలదని అన్నారు, కొన్ని సంవత్సరాల కాలం నుండి భవన నిర్మాణదారులు రోడ్డుపక్కలననున్న సైడు కాలువలను పూడ్చి స్లాబులు వేసుకొని భవనాల ముందు భాగాలను అద్దెలకు ఇచ్చుకొని ఇష్టారాజ్యంగా ఆక్రమణలకు పాల్పడ్డారని, ఈ కారణంగా కాలువలు ఉన్నప్పటికీ పూడిక తీయక సంవత్సరాల కాలం పట్టిందని,, కాలువలు బయటికి తీసేందుకు భవనాల ముందు భాగాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో కూల్చాల్సి వచ్చిందని ఆ మాత్రం ప్రతిపక్ష నాయకులకు తెలియదా అని చురకలు అంటించారు, తాను మార్కాపురంలో పుట్టి పెరిగిన వ్యక్తినని సోదరుడు అన్నా రాంబాబు పక్క నియోజకవర్గంలో పుట్టి అక్కడ పెరిగి ఇక్కడికి వచ్చారని ఇక్కడి పరిస్థితులు ఆయనకు తెలియవని అన్నారు, నియోజకవర్గ ప్రతి సమస్య తనకు తెలుసునని, నిన్నటి వరకు గిద్దలూరు నియోజక వర్గంలో శాసనసభ్యుడిగా ఉంటూ ఇంపోర్ట్ బ్రదర్ గా అన్నా రాంబాబు ఈ ప్రాంతానికి వచ్చారని, ఇక్కడి స్థితిగతులు ఆయనకు ఏ మాత్రం తెలియవు అని అన్నారు, కొందరు భజనపరులు ఆయన చుట్టూ చేరి లేనిపోనివి చెబుతున్నారని వాటిని నమ్మి గుడ్డిగా విమర్శలకు దిగితే నష్టపోతారని వైకాపా నేతకు హితబోధ చేశారు, మెడికల్ కాలేజీ తరలింపు విషయంలో అన్నా రాంబాబు అర్థరహిత విమర్శలతో ఆరోపణలు చేశారని నిండుగా నిధులు ఇవ్వకపోతే ఏ గుత్తేదారుడైన ఏమి చేస్తాడని అన్నారు, నిధులను దిగమింగి ప్రజలకు ఆ పార్టీ నాయకుడు మోసం చేశారని పేర్కొన్నారు, తరలించేందుకు సిద్ధంగా ఉన్న కాలేజీని అడ్డుకొని ప్రైవేటు భాగస్వామ్యంతో కళాశాలను పనులు నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలలకు తారతమ్యాన్ని చూపిన ఓ కళాశాల అధినేతగా ప్రతిపక్ష పార్టీనేత అన్నా రాంబాబు కు ఆ మాత్రం తెలియదా అన్నారు,నిన్నటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో ఉండి రాజకీయ వలస వచ్చిన అన్నా రాంబాబుకి ఇక్కడి పరిస్థితులు పూర్తిగాతెలియవని చమత్కరించారు, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కూడా బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసరడం విడ్డూరంగా ఉందని అన్నారు, తెలుగుదేశం పార్టీ హయాంలో వెలుగొండ ప్రాజెక్టుపురుడు పోసుకుందని, నిర్మాణపనులు కూడాఆసమయంలో వేగవంతంగా జరిగాయని, ఆ తర్వాత ప్రభుత్వాలు మారడం పరిణామాలు చేజారిపోవడం తో వెలుగొండ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి చేసింది ఏమీ లేదని, ఎంత శాతం చేసింది బడ్జెట్ నిధులు ఏంటి లెక్క పత్రాలు అన్ని తమ వద్ద ఉన్నా యని ఈ విషయంలో ఏ ప్రాంతంలోనైనా ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని అన్నారు, ప్రజలకు మభ్యపెట్టి వెలుగొండ ప్రాజెక్టు పూర్తిఅయిందని జాతికి అంకితం చేయడం ఆ పార్టీకి ఆ పార్టీ నేతల మోసపోరిత విధానాలకేదక్కిందని అన్నారు, టిడిపిలో ఆక్రమణదారులు ఉన్నారని ప్రభుత్వ భూములు కాజేశారని తమ పార్టీలో అలాంటి వారు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని బహిరంగ మీడియా ముందు చెప్పిన అన్నా రాంబాబు ఆ మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు తమ పార్టీ టిడిపిలో అలాంటి నాయకులు ఎవరైనా ఉంటే నాలాగే మీరు కూడా వారి పేర్లతో పాటు వారి అవినీతిని బయట పెడితే నేను వారితో మాట్లాడి ఆక్రమణ భూములను తిరిగి స్వాధీనం చేయిస్తానని అన్నారు, మార్కాపురంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపు అభివృద్ధి కోసమేనని అన్ని రకాలుగా మార్కాపురాన్ని అభివృద్ధి పరిచి అందరి ఆదరాభిమానాలు చూరగొంటానని, ప్రతిపక్షాలు మిత్రపక్షాలు ప్రజా సంఘాలు అభిమాన సంఘాలు అందరూ నన్ను ప్రోత్సహించి అభివృద్ధి కి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు, ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన 68వ అంతర జిల్లాల బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలు

### విజేత గా చిత్తూరు జిల్లా క్రీడాకారులు - రన్నర్ అప్ గా కృష్ణా జిల్లా క్రీడాకారులు.

### క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి... డీఈఓ వాసుదేవరావు



1.విన్నర్స్ చిత్తూరు జిల్లా,



రాజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడలలో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా దేశ ,ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు గౌరవం వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే.వాసుదేవరావు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల ఆవరణంలో శనివారం ఆదివారం రెండు రోజులు నిర్వహించిన పోటీల ముగింపు కార్యక్రమానికి డీఈవో వాసుదేవరావు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీ అందచేశారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల నుంచి 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాల్ బాడ్మింటన్ విజేతగా చిత్తూరు జిల్లా క్రీడాకారులు ,రన్నర్స్ గా కృష్ణ జిల్లా క్రీడాకారులు 3వ స్థానం లో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు ,4వ స్థానం లో విజయనగరం జిల్లా క్రీడాకారులు నిలిచారన్నారు. క్రీడలు వలన శారీరక వ్యాయమం తో పాటు క్రీడాకారులకు సమాజంలో గొప్ప గుర్తింపు లభిస్తుందని , క్రీడలలో చక్కటి నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా దేశ ,ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు గౌరవం పొందవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. తద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చని తెలిపారు..

సిసిసి ఛానెల్ అధినేత పంతం కొండలరావు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దివంగత బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు ఎమ్ వి వి బి నాగేశ్వరరావు తన జీవితాన్ని క్రీడలు కోసం వెచ్చించి ఎంతోమంది క్రీడాకారులను తయారు చేశారని, వారి శిష్యులు నేడు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు గా పనిచేస్తున్నారని తెలియజేశారు. రిఫరీలుగా వీరన్న, పాలేటి శ్రీనివాస్, లక్ష్మీ, స్కోరర్ లు గా శ్యామల, పరిమళ కుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈ వి బి ఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ. బి దిలీప్ కుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి స్వామి ,టోర్నమెంట్ అర్గనైజింగ్ కార్యదర్శి ఎ వి డి ప్రసాదరావు, ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణమూర్తి, ప్రధానోపాధ్యాయులు సంఘం అధ్యక్షుడు కోలా సత్యనారాయణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు,.రాష్ట్ర బాల్ బాడ్మింటన్ సెలక్షన్ పరిశీలకులు తంబి, రాష్ట్ర బాల్ బాడ్మింటన్ ఛీఫ్ రిఫరీ బాల సుబ్రహ్మణ్యం,దివంగత ఎమ్ వి వి బి నాగేశ్వరరావు సతీమణి ఉమాదేవి పాల్గొన్నారు.

## నిక్కర వేసుకొని, మొలకు వేప కొమ్మలు కట్టుకొని అర్ధనగ్నంగా ర్యాలీ చేసిన క్లాప్ డ్రైవర్లు

### 18వ రోజు క్లాప్ వాహన డ్రైవర్ల ఆందోళన

### బకాయి జీతాలు వేసేంతవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




క్లాప్ వాహన డ్రైవర్లు మూడు నెలల బకాయి జీతాల కోసం నిక్కర వేసుకొని, మొలకు వేప కొమ్మలు కట్టుకొని అర్ధ నగ్నంగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషు బాబ్జి, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడుతూ క్లాప్ వాహన డ్రైవర్ల బకాయి జీతాల కోసం ఆందోళన చేపట్టి 18 రోజులు అయినదని నేటికీ వీరి సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చేయటం లేదని అన్నారు. బకాయి జీతాలు వేయించని అధికారుల యొక్క తీరుని నిరసిస్తూ ఈరోజు అర్బన్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నుంచి క్లాప్ వాహన డ్రైవర్లు మొలకు వేప కొమ్మలు కట్టుకొని అర్ధనగ్నంగా ర్యాలీ చేసుకుంటూ కలెక్టర్ ఆఫీస్ వద్దకు వచ్చి ధర్నా చేశారని ఈ ధర్నాతోటైనా అధికారులలో చలనం రావాలని అన్నారు. అధికారుల తీరు ఇదే విధంగా ఉంటే క్లాప్ వాహన డ్రైవర్ల పోరాటానికి మద్దతుగా సిఐటియు సంఘాలన్నీ పోరాటంలోకి దిగుతాయని తెలియజేశారు. నేడు అర్ధ నగ్న ప్రదర్శన చేశారని జీతాలు వేయించడంలో ప్రభుత్వం, అధికారులు చొరవ చేయకపోతే పూర్తి నగ్నంగా ప్రదర్శన చేయుటకు అయినా కార్మికుల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శివశంకర్, గంగాధర్, రాజు, దుర్గాప్రసాద్, ఆర్ వెంకటేష్, శివ, భద్ర, రమణ, కుమార్, రాజేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### - ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి కోరారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతసదస్సు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. రూపే కార్డు సదుపాయం కూడా ఉందని, ఈ కార్డు ద్వారా లక్ష రూపాయల నుంచి 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు. ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఇలా ఎన్నో ఆకర్షణీ యమైన పథకాలు ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల శ్రేయసే తమ బ్యాంకు ప్రధాన ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డిఎస్పీ మహేష్

### -క్షతగాత్రులను వాహనంలో ఆసుపత్రికి తరలింపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కొత్తచెరువు-గోరంట్ల మార్గంలోని గంట్ల మారెమ్మ దేవాలయ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో త తండ్రి కొడుకులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా హిందూపురం నుంచి పుట్టపర్తి వెళ్తూ న్నా డిఎస్పి మహేష్ సంఘటనను చూసి, వెంటనే వాహనాన్ని ఆపి వారికి ధైర్యం చెప్పడంతో పాటు గాయపడిన వారిని సిబ్బందిని జత చేసి అనంతపురం సూపర్ స్పెషాలిటీ అసుపత్రికి తరలించారు. వివరాల మేరకు ధర్మవరం నుంచి గోరంట్లకు వస్తున్న ఆర్టీసీ బస్సు, గోరంట్ల నుంచి ద్విచక్ర వాహనంలో దేవేంద్ర తన రెండు సంవత్సరాల కుమారుడు శరత్ తో కలిసి అనంతపురం వెళుతుండగా ఈ రెండు వాహనాలు కొత్తచెరువు- గోరంట్ల మార్గంలోని గంట్ల మారెమ్మ దేవాలయ సమీపంలో ఢీ కున్నాయి. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీనిని చూసిన వెంటనే హిందూపురం డిఎస్పీ మహేష్ వెంటనే వాహనాన్ని ఆపి, క్షతగాత్రులను తన వాహనంలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ అసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం తన సిబ్బందిని జత చేసి అనంతపురంకు తరలించారు. దీంతో వారు ఇద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. డిఎస్పీ తీసుకున్న నిర్ణయానికి అందరూ అభినందించారు.





## చందనా అలంకరణలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి..!



ప్రజా భూమి,చంద్రగిరి:

తుమ్మలగుంటపరిధిలోని టిటిడి కాలనీ,లక్ష్మీ శ్రీనివాస నగర్,ఎస్వీ డైరీ ఫామ్ఎదురుగా శ్రీ భ్రమరాంబికమల్లికార్జున దేవాలయంలో కార్తిక సోమవారాలలో భాగంగా రెండవ సోమవారం స్వామివారికి భక్తుల చేత స్వయంగాఅభిషేకంనిర్వహించి, అనంతరంఆలయ అర్చకులు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకము నిర్వహించి చందన అలంకరణ గావించిసువాసనలు గులిపే పుష్పాలతో శింగారించిధూప,దీప,నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి దర్శిన ఏర్పాట్లుగావించిరి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త చెంగారెడ్డి, ఉమాపతిరెడ్డి,ఆలయ మేనేజర్ లీలా ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి ,ధర్మేంద్రస్వామి ,వంశీ స్వామిభక్తులకు తీర్థప్రసాదాలువినియోగం గావించిరి. ఈ ఆలయమునందు శ్రీశైలంతరహాలో స్పర్శ దర్శనం చేసుకోవచ్చని ఆలయధర్మకర్తలుతెలిపారు.

## చంద్రగిరి ప్రశాంత్ నగర్ లో భారీ చోరీ..!





ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి పంచాయతీ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో ఉపాధ్యాయులైన వెంకటరమణ, ప్రసన్నలక్ష్మి కాపురం ఉన్నారు.వీరు నవంబర్ 6వ తేది ఒరిస్సాలోని నా తమ్ముడు ఎ.చక్ర ధర సాయి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం 5 గంటలకు మా పనిమనిషి మా ఇంటి వద్దకువెళ్లి చూడగాప్రహరీ గోడకు వేసిన తాళాలుఅలాగే ఉండిగ్రిల్ గేటుమరియుప్రధాన తలుపుకు వేసినతాళాలు పగలగొట్టి బడితలుపు తెరిచి బడి ఉండడం గమనించి మా ఇంటి చుట్టుపక్కల వారికి సమాచారం తెలపడంతోవారు నాకు ఫోన్ చేయగా నేను బెంగళూరు నుండివచ్చిలోపలికి వెళ్లిచూసిమా తల్లికి సమాచారం ఇవ్వడంతో మా తల్లి ఇచ్చిన సమాచారం మేరకులాఖరులో ఉంచిన 10 గ్రాములు బంగారుసన్న పగడాలు దండా, 30గ్రాములు మూడు బంగారుగాజులు,10 గ్రాములు బంగారుఎర్ర పూసల చైను, 10 గాములు బంగారుముత్యాలు దండ,15 గ్రాములు బంగారుడాలర్ చైను, 8 గ్రాములు 8బంగారు లక్ష్మీకాసులు,కమ్మలు జతలు, 12 గ్రాములు మైనర్ చైను,నల్లపూసల బంగారు చైను,వెండి చెంబు,వెండి వస్తువులు,5000 రూపాయలు నగదుకనిపించలేదని,ఎవరో గుర్తు తెలియని వ్యక్తులుమేము ఇంటిలో లేనిది గమనించి బంగారు నగదు దొంగలించుకొని వెళ్లినటు ఆదిని పూర్ణ సాయిచంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ప్రకృతి వ్యవసాయ కూరగాయల స్టాల్ ఏర్పాటు



ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ శాఖ మండల సిబ్బంది స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్థానంలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో సాగుచేసిన కూరగాయల పంటలను ఆకుకూరలను స్టాల్లో ఉంచారు. ఈ స్టాల్ ను ఎంపీడీవో ఇందిరమ్మ, తాహసిల్దార్ వెంకటరమణ ప్రారంభించారు. అనంతరం పలువురు కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఏంటీలు రంగయ్య , సుజాత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలను ఆకుకూరలను ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందుతామని చెప్పారు. ఈ స్టాళ్లు ప్రతి సోమవారం కొనసాగించినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఎంటీలు, యూనిట్ ఇన్చార్జిలు, ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## విభూది- గంధం అలంకరణలోశ్రీ శ్యామలాంభ సమేత మల్లేశ్వర స్వామి..!

ప్రజాభూమి,చంద్రగిరి:





చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డు లోని శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర ఆలయం నందు కార్తీక సోమ వారాల్లో భాగంగా రెండవ సోమవారం మల్లేశ్వర స్వామి వారికి ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఆర్ .శివకుమార్ శర్మ సుగంధ ద్రవ్యాలతో పాటు పాలా భిషేకం నిర్వహించి,విభూది అలంకరణగావించి, సువాసనలు గొలిపేపుష్పా లతో అలంక రించి,దూప,దీప , నైవేద్య , కర్పూరహారతులు ,ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు గావించి ,తీర్థ ప్రసాదాలువినియోగం చేశారు.అనంతరం సాయంత్రం స్వామివారికి పాలాభిషేకం నిర్వహించి గంధం అలంకరణ గావించి సువాసన గలిపే పుష్పాలతో అలంకరించిధూప దీప నైవేద్య కర్పూర హారతులు ఇచ్చిఆలయ చైర్మన్ మొక్కల వెంకట రమణా రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు ఆలయ ఆవరణములో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ క్రైమ్, డ్రగ్స్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ లపై అవగాహన సదస్సు..!

**- జిల్లా వ్యాప్తంగా 900 పాఠశాల కళాశాల నుండి సుమారు 60 వేల మంది విద్యార్థులు వర్చువల్ గా హాజరు..**





ప్రజా భూమి, చంద్రగిరి

సోమవారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మహిళా విశ్వవిద్యాలయ ఉపకులపతి వి.ఉమ వారితో కలిసి సైబర్ క్రైమ్, డ్రగ్స్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి మంగళగిరి డిజిపి కార్యాలయం నుండి రాష్ట్ర డి.జి.పి సి.హెచ్. ద్వారకాతిరుమలరావు హాజరయ్యారు. వర్చువల్ విధానంలోడిజిపి సి.హెచ్. ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ 900 పాఠశాల కళాశాలలో నుంచి సుమారు 60 వేల మంది విద్యార్థులు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒకే వేదిక పైకి వచ్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక అరుదైన కార్యక్రమం అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ క్రైమ్ ద్వారానేరాలు పెరిగిపోతున్నాయని, వీటిని కట్టడి చేయాల్సిన అవసరం సమాజంలోని అందరిపై ఉందని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా వందల కోట్ల రూపాయలలో ఆర్థికంగా నష్టపోతున్న బాధితులు ఎంతోమందిని ఉన్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని, మొబైల్ ఫోన్ లకు వచ్చే ఎస్ఎంఎస్ ఓటిపిలపై జాగ్రత్త వహించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తమ మొబైల్ ఫోన్ కి వచ్చే వీడియో కాల్స్ మీద పాఠశాలల, కాలేజీ అమ్మాయిలు జాగ్రత్త వహించాలని అన్నారు. క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ వంటి అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టిందని, ఈ కేసులను త్వరగా పూర్తి చేయుటకు ప్రత్యేక కోర్టులను సమీప భవిష్యత్తులో ఏర్పాటు అవుతాయన్నారు. సైబర్ క్రైమ్ కు సంబంధించిన ఇతర కేసులు పైన సీరియస్ గా ఇన్వెస్టిగేషన్ చేయడం కోసం ప్రతి జిల్లాలో ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అధునాతన దర్యాప్తు సాధనాలను ఉపయోగించి నేరస్తులను సులభంగా గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని తెలిపారు. కావున ప్రతి విద్యార్థులు, అమ్మాయిలు తమ మొబైల్ ఫోన్ లోకి వచ్చే మెసేజ్ లపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎలాంటి ప్రలోభాలకు గురి అవకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అమ్మాయిలు మహిళలు అనవసరంగా వైఫై, ఇంటర్నెట్ లను వాడకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి సాగును నిర్మూలించినిర్వాసితులకు ప్రత్యామ్నాయ పంటలను మెరుగైన జీవన సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ద్వారా యువతీ యువకుల ఎక్కువగా ప్రలోభాలకు గురి అవుతున్నారని, సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సైబర్ క్రైమ్ బాధితులలో ఎనిమిదవ తరగతి నుంచి డిగ్రీ చదివే విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. చిన్నతనం లోనే చదువు మానేసి బాల కార్మికులగా వివిధ రకాల పనులు చేస్తూ వారి బంగారు భవిష్యత్తుకు దూరం అవుతున్నారని తెలిపారు. సంబంధించి ఐదు సంవత్సరాల పిల్లలు ఎక్కువగా చైల్డ్ ట్రాఫికింగ్ గురవుతున్నారని తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తున్న పిల్లల చేత బిక్షాటన చేయించేలా కొందరు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మన సమాజంలో ఎక్కువగా పీడిస్తున్న సమస్యలలో బాల్యవివాహాలు, బాల్యవివాహాల పట్ల నిర్మూలనకు దిశగా వారి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలోనూ మహిళా పోలీసులు బాలవివాహాలు నిర్మూలన దశగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ మధ్యకాలంలో చిన్న పిల్లల మీద అత్యాచారాలు ఎక్కువవుతున్నాయని వీటిలో తెలిసిన వాళ్ళు, పక్కింటి వాళ్ళ ఎక్కువగా ఈ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షలు విధించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కాలేజీలోనే విద్యార్థుల లక్ష్యంగా చేసుకొని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులు నిర్మూలన దిశగా అరికట్టేలా బాధ్యతగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించే వాళ్ళే నేరాలకు పాల్పడుతున్న వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. మొబైల్ ఫోన్లకు వచ్చే ఓటీపి ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, వీటిని నిర్మూలించాలంటే అవగాహన ఒకటే పరిష్కారం అని తెలిపారు.

జిల్లాఎస్పీఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ రేపటి తరం పౌరులైన మీరందరూ నేడు సమాజంలో ఉన్న అనేక సమస్యలను ఎదుర్కొని గెలవాలనే సంకల్పంతో ఉండాలి తెలిపారు. దేశ భవిష్యత్తు అనేది యువత తమ భవిష్యత్తుపై తీసుకునే నిర్ణయాల్లో ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 900 పాఠశాల కళాశాలలో నుండి సుమారు 60 వేల మంది విద్యార్థులు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, డ్రగ్స్ వాడకం వాటి పర్యవసానాలు, సైబర్ క్రైమ్ లపై వర్చువల్ విధానం ద్వారా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. నేడు సమాజంలో మహిళలు, చిన్నపిల్లల పట్ల అనేక నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చట్ట పరంగా కఠినంగా శిక్షలు విధిస్తున్న మళ్లీ మళ్లీ నేరాలకుపాల్పడుతున్నారని తెలిపారు. వారి చుట్టూ ఉన్నవారే ఈ నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వాళ్ళు ప్రతి మహిళలను అక్కగాను, చెల్లెలు, కూతురుగాను భావించి వారిని కాపాడాలని తెలిపారు. తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు జాగ్రత్తగా ఉండి వారిని కాపాడాలి. ఇలాంటి నేరాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ప్రతి ఒక్కరి ఆలోచన విధానంలో మార్పు కలిగి, మనమందరం కలిసి పోరాటం చేయాలని తెలిపారు. యువత వివిధ రకాల మత్తు పదార్థాలకు (గంజాయి) బానిసలు అవుతున్నారని తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఏదైనా తెలిస్తే 100 లేదా 112 కు గానీ లేదా తిరుపతి పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 80999 99977 కు గానీ సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ కు ఎవరైనా గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ద్వారా గాని లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు గాని ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం చర్యలుతీసుకుంటామన్నారు. టీనేజ్ పిల్లలు, యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే స్కూల్ యాజమాన్యం లేదా పోలీసు వారికి తెలియజేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ మొబైల్ ఫోన్లకు పిల్లలకి ఇవ్వడం వలన వాళ్ళు వివిధ రకాల యాప్ లను ఇన్స్టాల్ చేసి వాటికి పర్మిషన్ ఇచ్చి వివిధ రకాల ఇబ్బందులకు లోన్ అవుతున్నారని తెలిపారు. సైబర్ నేరాలకు చదువుకున్న వాళ్ళు ఎక్కువగా ప్రలోభాలకు గురి అవుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలను అవగాహనతోనే నిర్మూలించవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తున్న క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, ఏరాడికేషన్ ఆఫ్ డ్రగ్స్, సైబర్ క్రైమ్ ల గురించి వాటి పర్యవసారాల గురించి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు అవగాహన కల్పించి రేపటి తరం పౌరులను దృఢంగా తయారుచేసి వారి భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో ఈరోజు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు నేరాలకు ముఖ్యంగా టీనేజ్ పిల్లలు యువత ఎక్కువగా గురవుతున్నారని గ్రహించి వారికి అవగాహన కల్పించడం ద్వారా చైతన్యవంతులై వారు ఈ నేరాల బారిన పడకుండా ఉండి తమ తోటి వారిని చైతన్యం చేయగలిగితే ఈ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు.మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి వి. ఉమ మాట్లాడుతూ సైబర్ నేరాలకు యువతీ యువకులే ఎక్కువగా గురి అవుతున్నారన్నారు. సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడంతో పాటు అలాంటి ప్రలోభాలకు గురికాకుండాఎలా వాటి నుంచి బయటపడాలి అనే దానిపైన దృష్టి పెట్టడం వలన సైబర్ నేరాలను అరికట్టవచ్చు అని తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అందించిన జీవన నైపుణ్యాలను విద్యార్థులకు అందరికీ అందుబాటులో ఉంచడం జరుగుతుందని, జీవన నైపుణ్యాల గురించి తెలుసుకోవడం వలన విద్యార్థులు తమ జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనేలా వారికి ఒక అవగాహన ఉంటుందని తెలిపారు. కావున యువత ఇలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా వాటి నుంచి ఎలా బయట పడాలనే దిశగా ఆలోచించి అవగాహన కలిగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తమ విశ్వవిద్యాలయాన్ని తమను భాగస్వామ్యం చేసినందుకు పోలీస్ శాఖకు, జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నా వెంకట్రావు, రవి మనోహర చారి, మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ శ్రీలత, మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రర్ రజిని, సైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది మరియు పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాను అరికట్టి, భవననిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి

**సంక్షేమ పథకాలు అమలుకై కార్మికులు ఉద్యమించాలని పిలుపు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం తరఫున భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని, ఇసుక లభ్యత పెంచాలని, ఇసుకను అధిక ధరలకు అమ్ముకుంటున్న మాఫియా ఆగడాలను అరికట్టాలని కాకినాడ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజాదర్బాల్లో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు వినతిపత్రం అందించగా, కొత్త ఇసుక ర్యాంపులు ప్రారంభంపై రెండురోజుల్లో ప్రకటన చేస్తామని, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే పనిలో ఉన్నట్లు కలెక్టర్ సన్మోహన్ సగిలి తెలిపారన్నారు.ఈ సందర్భంగా సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కల రాజ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ,గత కొన్ని నెలలుగా ఇసుక సరఫరా నిలిచిపోవడంతో కాకినాడ జిల్లాలో నిర్మాణరంగంపై ఆధారపడిన 53 రకాల వృత్తులు చేసుకునే రెండు లక్షల మంది కార్మికులకు ఉపాధి కరువైందని, గోదావరి పరివాహక ప్రాంతాలలోని అన్ని ఇసుక రీచ్ లను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అరకొరగా దొరికే ఇసుకను మధ్య దళారీలు అధిక ధరలకు అమ్ముతూ నిర్మాణ దారులను దోచుకుంటున్నారని, తక్షణం ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని, ప్రభుత్వ ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాలకు సబ్సిడీపై బ్యాంకు రుణాలు అందించడం ద్వారా నిర్మాణరంగంపై ఆధారపడిన భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. కూటమి నేతలు ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలను పునరుద్ధరిస్తామని, సంక్షేమబోర్డుకు నిధులు కేటాయిస్తాయమని, జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిచేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని, అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటికీ సంక్షేమబోర్డు పథకాల ఊసు ఎత్తడం లేదని విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలకోసం ఉద్యమానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ అమలయ్యేది అధికార పార్టీల వారికి,

**- ప్రజలకు అమలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం...**

**భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు పున ప్రారంభించాలి**

**-నిర్మాణ రంగ కార్మికులకు ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ ఉపాధ్యక్షులు టి.అన్నవరం అధ్యక్షతన సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ముందుగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రదర్శన ప్రారంభమై ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఇసుక మాఫియా ను అరికట్టాలని, ఇసుకపై అధిక ధరలు నియంత్రించాలని నినాదాలతో కలెక్టరేట్కు చేరుకుంది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పాలసీ ఇసుక విధానం అధికార పార్టీలు వారికే అమలు జరుగుతుందని, ప్రజలకు అమలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని,ఇసుకను దోపిడీ చేస్తున్న దోపిడీ దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు సైతం ఇసుక దొరకడం లేదని, ఒక యూనిట్ ధర 5 వేల నుండి 6 వేల రూపాయలు వరకు అమ్మకం చేస్తున్నారని, ఇసుక ఆన్లైన్ కన్నా ఆఫ్లైన్ మార్కెటింగ్ అధికంగాజరుగుతుందని,ఇసుకను అధికార పార్టీల వారు నిలువు దోపిడీ చేయడం వల్ల ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్లు పాలై , అప్పుల పాలై,ఆర్థిక ఇబ్బందులకు, గురి అవుతున్నారని,సొంత ఊర్లో పనులు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లవలసిన పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకను దోపిడీ చేస్తున్న దోపిడీ దళారులను అరికట్టి, ఇసుక నిల్వ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని,ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఇసుకపై అధిక ధరలు నియంత్రించాలని, ఇసుకపై అన్ని రాయితీల పన్నులు రద్దు చేస్తే భవన నిర్మాణ కార్మికులకు, సామాన్య ప్రజలకు, ఇంజనీర్స్ కి, బిల్డర్స్ కి, ఇసుక అందుబాటులో ఉంటుందని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సుమారు అయిదు కోట్ల రూపాయల క్లెయిమ్స్ నిధులు తక్షణమే మంజూరు చేయాలని, నిర్మాణరంగంలో ముడి సరుకుల ధరలు సిమెంట్, స్టీల్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్ గ్రానైట్ వుడ్ తదితర గృహ సామాగ్రిపై అధిక ధరలు నియంత్రించాలని, భవన నిర్మాణ కార్మికుల నమోదు చేసుకున్న 24 గంటల్లో గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, తదితర డిమాండ్ల అమలు ఈ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ ఆందోళన ఉద్యమ

ప్రజాభూమి



## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన కాశీ విశ్వేశ్వర ఆలయం, ముకుంద ఆశ్రమం వద్ద వెలసిన ముకుంద మల్లేశ్వర ఆలయం కార్తిక మాసం రెండవ సోమవారం సందర్భంగా సిద్ధవటం మండలంలోని నిత్య పూజేశ్వర కోన, కపర్దీశ్వర కోన, సిద్ధవటేశ్వర స్వామి, సిద్దేశ్వర స్వామి, ఆలయాలలో భక్తుల శివ క్షేత్రాలు భక్తుల శివనామ స్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి తెల్లవారుజాము నుండే లయకారుడికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించారు మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలను సందర్శించి అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి శివుని దర్శించుకున్నారు ఎంతో భక్తితో అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, అయ్యప్ప స్వామి గురు స్వామి నిత్యానంద రెడ్డి, రమణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గౌరీ దేవి కార్తీక మహోత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి కార్తీక మహోత్సవాలు ప్రారంభ మైనట్లు ఆలయ ప్రెసిడెంట్లు నంబూరు కులాయప్ప కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన, గౌరీ దేవి అమ్మవారి పశువు ప్రతిమ ను తయారుచేసి పూజలు చేశారు. అలాగే గౌరీదేవిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు కుంకుమార్చనలు తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారుల పూజలు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారు రాత్రి రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. అలాగే రాత్రి 9 గంటలకు కవి డాన్స్ మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో మ్యూజికల్ షో మరియు నృత్య ప్రదర్శన అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్లు కొత్తూరు రెడ్డయ్య, ఆరుషేర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు రామచంద్ర, యడాల రామా, మహిళా మండలి అధ్యక్షురాలు కొత్తూరు రత్నాలు, నిర్వాహకులు రాజారాం, లక్ష్మీనారాయణ, జగన్మోహన్, నామా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేయడం,అమ్మడం చట్టరీత్యా నేరం

ప్రజాభూమి, పులివెందుల



నాటు సారా తయారు చేయడం, అమ్మడం చట్ట రీత్యా నేరమని తహశీల్దార్ నూర్ అహ్మద్ అన్నారు. సోమవారం నగిరిగుట్టలో ఎక్స్చేంజ్ సీఐ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సారాయి తయారు చేయడం, అమ్మడం చేస్తే కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. సారాయి తాగడం వలన ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. సారాయి తయారీ , అమ్మడం మానుకోవాలన్నారు. మీకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాటు సారాయి తాగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దండి పార్టీ అండగా ఉంటుంది

### తొందర్లో మళ్లీ మంచి రోజులు వస్తాయి ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అధైర్య పడవద్దని,తొందరలోనే మళ్లీ మంచి రోజులు వస్తాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చవలేక ఆరు నెలలలోనే అభాసు అయిందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవా రం తన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారి సమస్యల ను ఆయనకు విన్నవించుకున్నారు. కొంతమంది సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మరికొందరు పలు పలు సమస్యలను ఆయనకు అర్జీల రూపంలో విన్నతులను అందజేశారు. ఈ అర్జీ లను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. తొందర్లోనే మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని ప్రతి నాయకుడు, కార్యకర్త ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో భారత దేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కమిషనర్ రాముడు లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజాద్ జయంతి రోజు జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. 1904లో జరిగిన అఖిలభారత ముస్లిం విద్యా సదస్సులో, అఖిలభారత ముస్లిం పత్రిక సంపాదకుల సమావేశంలో పాల్గొనడంతో ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారన్నారు. 1920 జనవరిలో మహాత్మా గాంధీని కలుసుకున్న క తన విప్లవబటను వీడి అహింసా మార్గం చేపట్టారన్నారు. అబ్దుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహాకవిగా పండితులయ్యారు అన్నారు. 1958 ఫిబ్రవరి రెండున ఆయన కన్ను మూయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఖాదర్ భాష,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతిభ్రమించిన కూటమి ప్రభుత్వం కులనిర్ధారణ లేకుండా పదవులు

### ఏకి నాయుడు లు, వాల్మీకులకు తేడా తెలియదా

### వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వానికి మతిభ్రమించిందని, ఇష్టాను సారంగా కుల నిర్ధారణ లేకుండా పదవులు కట్టబె ట్టడం చాలా దారుణమని,వాల్మీకులను కించపర చడం కూటమి ప్రభుత్వానికి సమంజసమేనా అని వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంబకపల్లి నారాయణ స్వామి అన్నారు. పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపం లోని వాల్మీకి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకి నాయుడులును వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో వాల్మీకు లు 60 లక్షల మంది పైగా ఉన్నప్పటికీ కప్పట్రాల సుశీలమ్మ కు అలియాస్ (బుజ్జమ్మ)చైర్మన్ పదవి ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వాల్మీకులను కూటమి ప్రభుత్వం గుర్తించక పోవడం, వారిని కించపరచడం వాల్మీకులను చిన్న చూపు చూడడ మేనని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. పదవులు ఇచ్చేటప్పుడు వారి బయోడేటా చూసి పదవులు కట్టబెట్టాలే గాని, గుడ్డిగా పదవులు కట్టబెట్టడం కూటమి ప్రభుత్వానికి ఇది సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో వాల్మీకి బోయలు లేరా అని ఆయన ప్రశ్నిం చారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళ తెరిచి ఇచ్చిన చైర్మన్ పదవిని ఉపసంహరించి స్వచ్ఛమైన వాల్మీకులకు పదవి కట్టబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు నిర్ణయాలు తీసుకోవడంతో రాష్ట్రంలోని వాల్మీకుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో, టిడిపిలో గాని బిజెపిలో గాని జనసేనలో గాని వాల్మీకులు లేరా, ఉంటే వారిని గుర్తించి ఆ పదవిని వారికి కట్టబెట్టా లన్నారు. ఏకి నాయుడులు మేము వాల్మీకులము కాదు అని స్పష్టంగా ఒక ఇంట ర్వ్యూలో బుజ్జమ్మ చెప్పడం జరిగిందన్నారు. వాల్మీకులు కాకుండా కూడా అలాంటి వారికి పదవి ఎలా కట్టబెట్టారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఇచ్చిన 59 మంది కార్పొరేషన్ల చైర్మన్ పదవులను వాళ్ళ కులధ్రువీకరణ పత్రాలు పరిశీలించి పదవులు ఇయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

## త్రిబుల్ ఐటీ లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 11న నిర్వహించ బడుతుంది. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ లో జాతీయ సామాజిక సేవా సంస్థ 6వ సంఘం కార్యక్రమం నిర్వాహకుడు డా.డి. కోనప్ప ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశ విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సమూల మార్పులను, బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడానికి చేసిన సేవలను వివరించారు. మానవుని జీవితంలో మరియు సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత అనే అంశం పై వ్యాసరచన పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ దండుకర్, క్యాంపస్ ఆర్థిక అధికారి కోటేశ్వరి, పరీక్షల విభాగం అధ్యక్షులు డాక్టర్ రమేష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ దీప్తి, బొజ్జా అనీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం

### - టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



టిడిపి పార్టీకి చెందిన కార్యకర్తల సమస్యలను అధిష్టానం, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక గండి రోడ్డులో ప్రజల సమస్యల వినతులు స్వీకరించేందుకు నూతనంగా కార్యాలయాన్ని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి ప్రారభించారు. అనంతరం అక్కడికి వచ్చిన టిడిపి నాయకులతో, కార్యకర్తలతో వారి సమస్యలపై చర్చించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇచ్చేందుకు అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు. టిడిపి సభ్యత్వాలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. అత్యధికంగా టిడిపి సభ్యత్వాలు చేసేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియ జేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, గోపాల్ రెడ్డి, గండి దేవస్థాన మాజీ చైర్మన్ ఎస్వీ. రమణ, రామాంజనేయ రెడ్డి, రెడ్డి కిషోర్, డాక్టర్ కరీముల్లా, రామాంజనేయ రెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, వార్డు మెంబరు వెంకటేష్, సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, మురళీ, హరికుమార్ రెడ్డి తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్యకర్తల అరెస్టులు అప్రజాస్వామికం

### - వైకాపా విద్యార్థి విభాగం నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వా మికమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని,ప్రభుత్వ వైఫల్యాల ను ప్రశ్నిస్తుంటే వైసీపీ శ్రేణులు, సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు అన్నారు. సోమవా రం వైసీపీపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడు తూ,చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభు త్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతుంటే అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్లు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల ను, మరీ ముఖ్యంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందుకు విరుద్ధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించా రు. వైసీపీ పార్టీ ప్రజల తరపున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లోనే మద్యం, ఇసుక అక్రమ రవాణా చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రజల గొంతుకను బలంగా వినిపి స్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల యువ నాయకులు లక్ష్మారెడ్డి, మధు రెడ్డి , హర్షద్ ,సాయి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో హాకీ విజేత సునియాభాను

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం బలపనూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుతున్న ఎస్ డి సునియాభాను ఈ నెల ఎనిమిదో తేదీ నుండి 10వ తేదీ వరకు అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ అండర్ 14 విభాగంలో మొదటి స్థానంలో విజేతగా నిలిచింది. ఇటీవల రిటైర్ అయిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రేణుకా దేవి ,గత ఉపాధ్యాయుడు కె.రామాంజనే యులు ప్రోత్సాహంతో ఈ విజయం సాధ్యమైందని విద్యార్థిని పేర్కొంది. పాఠశాల ప్రధానోపాధ్యాయు డు ప్రభుదాసు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని ని అభినందించారు. విద్యార్థిని తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ విద్యా దినోత్సవం

### - ప్రిన్సిపాల్ డాక్టర్. చెరసాల యోగాంజనేయులు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ , దేశ విద్యాభివృద్ధికి 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. ఈయన కృషికి జ్ఞాపకార్థకంగా 2008 నుండి నవంబర్ 11వ తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వము నిర్వహిస్తూ వుందని తెలిపారు. అనంతరం గ్రంథాలయ శాఖ అధిపతి మాధవరావు మాట్లాడుతూ ప్రస్తుతం యుజిసి, ఐఐటీలు మొదలగు విద్యా రంగాలకు ఎంతో కృషిచేసి భావితరాలకు ఆదర్శప్రాయుడైనారు అని కొనియాడారు. అనంతరం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, డాక్టర్ నాగలక్ష్మి దేవి, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రామకృష్ణ, షఫీవుద్దీన్, అరవింద్, రాజారెడ్డి, జనార్ధన్, పీడీ తేజేంద్ర పాల్గొన్నారు.

## అరబిందో నిర్లక్ష్యం కిడ్నీ బాధితుల పాలిట శాపం

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

వైద్య ఆరోగ్య శాఖలో నాలుగు రోజుల క్రింద వరకు దయాలసిస్ బాధితులకు సేవలందించిన 108 వాహనాలు దయాలసిస్ రోగులకు తీసుకువెళ్లాడానికి తమకు అనుమతులు లేవని చెప్పడం దారుణమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మండిపడ్డారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి అక్కడ కాలం తీరిన మందులు ఏవైనా ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దయాలసిస్ రోగులకు పెన్షన్ తో పాటు విశేషమైన సేవలు అందిస్తావుంటే అరభిందో ఫౌండేషన్ వారు సేవ చేస్తామని చెప్పి కిడ్నీ రోగుల పట్ల దయ లేకుండా వారికి రవాణా సౌకర్యం లేకుండా చేయడం దుర్మార్గమని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ రోగుల పై దృష్టి సారించి దయతో వారికీ రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, టిడిపి నాయకులు రామచంద్ర, జనసేన నాయకులు మల్లికార్జున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోనిఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాల గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా సమతుల్యమైన ఆహారం రోజువారీ జీవితంలో దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం కళాశాల దత్తత గ్రామం అయిన బ్రాహ్మణ పల్లె గ్రామంలో సోమవారం చైర్మన్ డాక్టర్ ఎం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సమతుల్యమైన ఆహారం తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలను యువతకు, గ్రామస్థులకు వివరించి, గ్రామస్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాభూమి



# అబుల్ కలాం జీవితం ఆదర్శనీయం

- ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్
- ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శనీ యమని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలందర్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సంక్షేమ సంఘం వారు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వంహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశా నికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్, ఎంఈఓ రమణప్ప హాజరయ్యారు. స్వాతంత్ర సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్రం తరు వాత దేశంలో సఫలీకృత విద్యా వ్యవస్థ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో కేజీబీవీ ఎస్ఓ ఫక్రుబి, డాక్టర్ ఇందుకూరు బాష, కోఆప్షన్ సభ్యులు జీసీ బాలమని, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నిసార్ అహ్మద్, టీడీపీ మైనారిటీ నాయకులు అమీర్, ఇన్చార్జి హెచ్ఎం పీరూ నాయక్, ముస్లిం సంఘం నాయకులు సరితాల షబ్బీర్, చింతపండు హైదర్ వలి, ఇర్ఫాన్, యాసీన్, ముస్తాక్, మైను, ఉపాధ్యాయుల షబ్బీర్, సైఫుల్లా, గంగరాజు పాల్గొన్నారు.

## వీఆర్వోలకు ఇతర విభాగాల పనులు కేటాయించవద్దు

ప్రజాభూమి ,రాప్తాడు



వీఆర్వోలకు ఇతర విభాగాల వర్కులు కేటాయించవద్దని తహశీల్దార్ పి.విజయకుమారికి వీ.ఆర్. ఓలు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తమ విధులతో పాటు ప్రస్తుతం గ్రామస్థాయిలో నీరు సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితా తయారీ, మరో పక్క రీసర్వే రెవెన్యూ గ్రామసభలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, సాధారణ ఓటరు జాబితా కోసం ఇంటింటా సర్వే చేయడం, సెలవు రోజులైన శని ఆదివారాల్లో కూడా ప్రత్యేక క్యాంపులు పెట్టడం, బిఎల్ఓ విధులు వేయడం వల్ల పనిభారంతో ఇబ్బంది పడుతున్నామన్నారు ఇటీవలి కాలంలో పెన్షన్ల పంపిణీకి కూడా ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం 5 గంటలకే వీఆర్వోలకు సచివాలయ సిబ్బందిపాటు డ్యూటీలు వేయడం సరికాదన్నారు. ఇక రెవెన్యూ విధుల్లో భాగంగా కోర్టు వాయిదాలు, నీటి తీరువా డిమాండ్ తయారు చేయుట, రైస్ మిల్లుల వద్ద స్టూడియో ఆఫీసరుగా, కొన్నిచోట్ల ఇసుక రీచ్ ల వద్ద రాత్రి, పగలు డ్యూటీలు ఇస్తున్నారు అన్నారు. వీటితో అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రస్తుతం స్కిల్ డెవలప్మెంట్ సర్వే కోసం తమను భాగస్వామ్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ, వార్డు సచివాలయంలో ప్రత్యేక కంప్యూటర్, స్టేషనరీ కూడా లేకపోవడంతో మా సొంత డబ్బును ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు అదేవిధంగా పంచాయతీకి సంబంధించి ఇతరత్రా విధులు, మునిసిపాలిటీలో ఇంటి పన్నులు కూడా వసూలు చేయాలని అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు లక్ష్మీనారాయణ చౌదరి, సరస్వతి, రవికిరణ్, గీతారాణి, శిరీష, ఖుర్దూస్, మనోజ్ సాయి ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సిరి వరం విద్యార్థినికి కాంస్య పథకం

ప్రజా భూమి, లేపాక్షి



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్ఫూర్తి కాంస్య పతకం కైవసం చేసు కున్నట్లు ప్రధాన ఉపాధ్యా యులు రవిశంకర్, పిడి సంపత్ కుమార్లు తెలిపారు. ఏలూరు జిల్లా కైకారంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఆ పోటీలకు సిరివరం విద్యార్థిని స్ఫూర్తి హాజరయ్యారు. 4ఇ100 పరుగు పందెంలో స్ఫూర్తి కాంస్యపతకాన్ని కైవసం చేసుకుందన్నారు. స్ఫూర్తి సిరివరం సర్పంచ్ నేత్రావతి కుమార్తె. అదేవిధంగా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న మహీధర్ ఇటీవల అన్నమయ్య జిల్లా అంగళ్ళలో జరిగిన బాల్ బాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా 8వ తరగతి చదువుతున్న అభిలాష్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదం డ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కృష్ణ, మనోహర్ ,వెంకటేష్, నటరాజ్ ,శ్రీధర్ మూర్తి, లింగప్ప, గంగాధర్, శశికళ, సాహెరి ,రంగమ్మ, తనుజ పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో అనర్థాలు

## -గ్రామాల్లో అవగాహన సదస్సులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

బాల్య వివాహాలు నిర్వహించడం వల్ల ఎన్నో అర్థాలు చోటుచేసుకుంటాయని కమ్యూనిటీ ఆరోగ్య అధికారి లక్ష్మీబాయి పేర్కొన్నారు. సోమవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు, కొటిపి గ్రామాల్లో వాసవ్య మహిళా మండలి విప్రో సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో బాల్య వివాహ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చట్ట ప్రకారం బాల్యవివాహాలు నిర్వహించడం నేరమన్నారు. మంచి, చెడు తెలియని వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం సరైంది కాదన్నారు. తద్వారా అమ్మాయిలు అనారోగ్యానికి గురవుతారని పేర్కొన్నారు. దీని వల్ల అనారోగ్యమైన సమాజం తయారయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్యవివాహాలు నిర్వహించడం జరుగుతోందని, దీనిపై చైతన్యవంతులై అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. యుక్త వయస్సు వచ్చినప్పుడు మాత్రమే వివాహాలు చేయాలని, దాని వల్ల భార్యాభర్తలతోపాటు పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంతేబిదనూరు ఆరోగ్య కార్యకర్త ఈశ్వరమ్మ, ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు కౌన్సిల్ సమావేశ నిర్వహణకు మార్గం సుగమం

## -డెలిగేట్ చైర్మన్ గా బలరామిరెడ్డికి అవకాశం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గత మూడు నెలలుగా హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడ నిలిచిపోయాయి. ప్రధానంగా హిందూపురంలో తీవ్ర నీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులను వెచ్చించేందుకు కౌన్సిల్ ఆమోదం అవసరం ఉండడం, ప్రస్తుతం చైర్ పర్సన్ లేకపోవడంతో నిధులు వెచ్చించలేక అనేక అగచాట్లకు లోనవుతున్నారు. గత ఆగస్టు మాసంలో వైకాపా నుండి గెలుపొందిన చైర్పర్సన్ డిఎన్ ఇంద్రజ తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలోకి చేరిపోయారు. వెంటనే మున్సిపల్ చైర్మన్ ఎన్నుకోవాల్సి ఉండగా వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా కూడా త్వరలోనే చైర్మన్ స్థానానికి ఎన్నిక జరుగుతుందనే సమాచారంతో మెజారిటీ టిడిపి కౌన్సిలర్లు విహారయాత్రకు వెళ్లారు. అయితే ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండడంతో చైర్మన్ ఎన్నిక ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం డెలిగేట్ చైర్మన్ గా వైకాపాకు చెందిన వైస్ చైర్మన్ -2 మాదిరెడ్డి బలరామిరెడ్డి ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గత ఆగస్టు 20వ తేదీన మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ తన పదవికి రాజీనామా చేయడంతో అప్పటి నుండి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగకపోవడంతో నిధుల వినియోగంపై అధికారులు తీవ్ర తర్జనభర్జనలకు గురవుతూ వచ్చారు. దీనికి తోడు వరుసగా మూడు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించక పోతే కౌన్సిల్ రద్దు అయ్యే అవకాశం ఉందన్న సమాచారంతో అధికార యంత్రాంగం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్-2 గా బాధ్యతలు నిర్వహిస్తున్న మాదిరెడ్డి బలరామిరెడ్డిని డెలిగేట్ చైర్మన్ గా నియమిస్తూ మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చైర్మన్ ఎన్నిక జరిగే వరకు బలరామిరెడ్డిని డెలిగేట్ చైర్మన్ గా కొనసాగాలని ఉత్తర్వుల్లో మున్సిపల్ ఉన్నతాధికారులు పొందుపరిచారు. దీంతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు మార్గం సుగమయింది. ఈ నెలాఖరు లోగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే చైర్మన్ ఎన్నిక జరగ నుండడంతో రాష్ట్ర ప్రభుత్వం బలరామిరెడ్డికి డెలిగేట్ చైర్మన్ బాధ్యతలను అప్పగించినట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డెలిగేట్ చైర్మన్ నియామకం వల్ల మున్సిపాలిటీలో ఆర్థికపరమైన అంశాలకు ఆమోదం తీసుకొని సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుని అవకాశం ఉంది.

## అంగన్వాడీ సెంటర్ల బిల్లులు చెల్లించకపోతే ఆందోళన

### -ప్రభుత్వం చెల్లించినా..జమ చేయకపోవడంపై ఆగ్రహం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ప్రాజెక్ట్ పరిధిలో బకాయి ఉన్న అంగన్వాడీ సెంటర్ అద్దె వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అంగన్వాడీలు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఐసిడిఎస్ కార్యాలయ బిపిసి వరుణ్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ, అంగన్వాడి సెంటర్ల అద్దెపకాయలు వెంటనే తమ ఖాతాలకు జమ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు చెల్లించాల్సిన అద్దె అద్దె బకాయులకు సంబంధించి బడ్జెట్ వచ్చి నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు తమ ఖాతాలకు జమ కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రాజెక్టుల్లో అంగన్వాడీ సెంటర్ అద్దెలు, కూరగా యల బిల్లులను కూడా అంగన్వాడీ కార్యకర్తల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. అయితే ఒక్క హిందూ పురం ప్రాజెక్టు పరిధిలో మాత్రం జమ కాలేదన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలై నెల రోజులైనా జమ చేయక పోవడం ఏమిటని నిలదీశారు. 8 నెలల అంగన్వాడీ సెంటర్ అద్దె రావాల్సి ఉందని, కార్యకర్తకు వచ్చే వేతనంలో అంగన్వాడీ సెంటర్ అద్దె చెల్లించడం చాలా ఇబ్బంది కరంగా మారిందని వాపోయారు. ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను వెంటనే అంగన్వాడీ సెంటర్ అద్దె డబ్బులను కార్యకర్తల ఖాతాల్లోకి జమ చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని కార్యకర్తలు హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో పనిచేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది

-ఉపాధ్యాయుల సహకారం భేష్ నాగరాజ్ నాయక్ కు రుణపడి ఉంటా..

-డిఈవో మీనాక్షి

ప్రజాభూమి, హిందూపురం



శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారిణిగా తాను పనిచేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని మీనాక్షి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు పరచడంలో ఉపాధ్యా యులు ఎంతో సంహరించారన్నారు. వైస్సార్ కడప జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా లేపాక్షి మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో మీనాక్షిని నవోదయ విద్యాలయం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాతూ.. విధి నిర్వహణలో తనకు ఉపాధ్యాయ వర్గం ఎంతో సహకారం అందించారని కొనియాడారు. తాను రోడ్డు ప్రమాదానకి గురి కావడం... అప్పట్లో మానవాతా దృక్పధంతో లేపాక్షి మండల విద్యా శాఖ అధికారి నాగరాజు నాయక్ అందించిన సేవలు ఎప్పటికి మరచి పోనని కన్నీళ్లు పెట్టుకున్నారు. మండల విద్యా శాఖ అధికారులు నాగరాజు నాయక్... కుళ్లాయప్ప.. తదితరులు మాట్లాడుతూ, మీనాక్షి సేవలు ఎంతో స్ఫూర్తి దాయాకమన్నారు. రోడ్డు ప్రమాదం కు గురైనా.. ఆమె విధాభివృద్ధికి చేసిన కృషి గొప్ప విషయం అన్నారు.

## ఆదర్శనీయులు మౌలానా అబుల్ కలాంఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



భారత తొలి విద్యా శాఖ మంత్రి , భారతరత్న డా. మౌలానా అబుల్ కలాం అజాద్ గొప్ప వ్యక్తి అని, ఆయన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయులని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారాయణఅన్నారు. డా. మౌలానా అబుల్ కలాం అజాద్ 137 వ జయంతి సందర్భంగాసోమవారం అనంతపురం నగరం టవర్ క్లాక్ వద్ద ఉన్న విగ్రహం వద్ద ఘన నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం అజాద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత ఆయన ఆదర్శా లను, నిబద్ధతను అనుసరిస్తూ, ఆయన స్ఫూర్తితో దేశ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ల ఆధ్వర్యంలో దేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని "విద్యా దినోత్సవం"గా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జియావుల్లా ఖాన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధుడిగా చేసిన సేవలు, దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా అబుల్ కలాం ఆజాద్ చేపట్టిన సంస్కరణలు, విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకు వచ్చాయని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలని చెప్పారు. ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్ లు ఆజాద్ జీవిత చరిత్రను, అల్ – హి – లాల్ పత్రిక ద్వారా ఆయన సాధించిన గొప్ప విజయాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్–ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కో ఆపరేటివ్ బ్యాంక్ నూతన ప్రారంభోత్సవంలో ఎంపీ



ప్రజాభూమి, అనంతపురం

నగరం లోని విద్యుత్ నగర్ సర్కిల్ లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన గుత్తి కో ఆపరేటివ్ బ్యాంక్ నూతన నగర శాఖ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో కో ఆపరేటివ్ ద్వారా కొత్త శాఖను నగర వాసులకు అందుబాటులోకి తేవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ లు, చైర్మన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కో ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉరవకొండ నియోజకవర్గం, బెళుగుప్ప మండలం గంగవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ఔన్నత్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర యువత అధ్యక్షులు తలారి మంజునాథ్, చంద్రచర్ల హరి, తగరకుంట నరసింహులు, లవ, బాలచంద్ర, గ్రామ వాల్మీకి సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీర్ గా బాలసుబ్రమణ్యంకుఅదనపు బాధ్యతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ ఇంజనీర్గా బాల సుబ్రమణ్యం కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సోమవారం ఆ శాఖ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న విశ్వనాథ్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బాలసుబ్రమణ్యం కు అదనపు బాధ్యతలను అప్పగించారు. తదుపరి మున్సిపల్ ఇంజనీర్ నియామకం జరిగే వరకు బాలసుబ్రమణ్యం కు మున్సిపల్ ఇంజనీర్ గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు..

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677